ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com



◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్

శనివారం 23
మార్చి ,2024,పేజీలు 10


## అదిలాబాద్ జిల్లాలోని పలు మండలాలలో కలెక్టర్ సుడిగాలి పర్యటన

**- బీంపూర్, తాంసి మండల పరిధిలోని పోలింగ్ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా.**

**ఆదిలాబాద్ మార్చ్ 22 సూర్య మేజర్ న్యూస్**



పార్లమెంట్ ఎన్నికల నేథ్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా, సుడిగాలి పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా బోథ్ నియోజక వర్గంలో రెండు పోలింగ్ కేంద్రాలతో పాటు. భీంపూర్ మండలంలో బెల్సారి రాంపూర్,తాంసి మండలం ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 41, 42 పోలింగ్ కేంద్రాలకు సంబందించి మార్పులు చేయడం జరిగిందని సూచించారు, గత ఎన్నికలలో సరైన ర్యాంప్, టాయిలెట్స్ , తదితర సౌకర్యాలు లేక పోవడంతో వీటిని మార్చడం జరుగుతుందని అన్నారు. తాంసి బి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు ఖచ్చితంగా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు .ఎప్పటికప్పుడు ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. అంతకుముందు బెల్సారీ రాంపూర్ లో ని అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి రిజిస్టర్లు, పిల్లలకు, తల్లులకు అందిస్తున్న బాలమృతం, పౌష్టికాహారం , కోడిగుడ్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు, శ్యామ్ మామ్ పిల్లలు ఎవరైన ఉంటే వారి పై ప్రత్యేక శ్రద్ద వహించాలని బరువు పెరిగేలా, ఆరోగ్యంగా ఉన్నారా, తదితర వివరాలను అంగన్వాడీ టీచర్ ను అడిగి తెలుసుకున్నారు. పిల్లలతో మాట్లాడుతూ పాటలు పాడించి చాక్లెట్ ఇచ్చి అభినందించారు. స్వయంగా తయారు చేస్తున్న హస్తకళల ను సందర్శించి కావలసిన అన్ని సహాయ సహకారాలను అందిస్తామని అన్నారు. అనంతరం తాంసి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి అన్ని గదులను పరిశీలించి సూచనలు సలహాలు చేశారు. ఆయన వెంట తహశీల్దార్ లు, ఎంపిడిఒ లు హస్తకళా కారుడు ఇంద్రజిత్, తదితరులు ఉన్నారు.



## అధ్వానంగా మారిన రహదారి

**- జైనుర్ - పట్నాపూర్ వెళ్లే రహదారి**
**- తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు - పట్టించుకునీ అధికారులు**



**జైనూర్ మార్చ్ 22 సూర్య మేజర్ న్యూస్**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండల కేంద్రంలో పాట్నాపూర్ గ్రామం వెళ్లే రహదారి మధ్య మధ్యలో గుంతలు ఏర్పడి చాలా అధ్వానంగా మారింది. ప్రతిరోజు పాట్నాపూర్ పూలజీ బాబాను దర్శించుకోవడానికి భక్తులు తరలి వెళ్తూ ఉంటారు. ప్రభుత్వాలు మారుతున్నాయి, పాలకులు మారుతున్నారు కానీ ఈ పాట్నాపూర్ వెళ్లే రహదారి మరమ్మతులు చేసే నాధుడే కరువయ్యారని వాహనాదారులు ప్రయాణికులు వాపోతున్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. గతంలో చాలామంది ప్రజలు బైక్ పై వెళ్తూ కంకర తేలిన రోడ్డు పై పడి తీవ్ర గాయాలైన సంఘటనలు ఉన్నాయి. పాడైపోయిన రోడ్డును సంబంధిత అధికారులు చొరవ తీసుకొని వెంటనే బాగు చేయాలని పానా పాటర్ గ్రామానికి చెందిన ప్రజలు కోరుకుంటున్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు పాలకులు వెళ్తూ ఉంటారు కానీ చూసి చూడనట్టు వెళ్ళి పోవడం సిగ్గుచేటుగా ఉందని ప్రజలు వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు, పాలకులు స్పందించి రహదారి మరమ్మతులు చేయాలని ప్రజలు వాహనదారులు కోరుతున్నారు.



## లోక్ సభ ఎన్నికలను జిల్లాలో ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలి

**- జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

ఆసిఫాబాద్ ప్రతినిధి 22 మార్చ్ సూర్య మేజర్ న్యూస్

లోక్ సభ ఎన్నికలను జిల్లాలో ప్రశాంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి,ఎస్.పి.సురేష్ కుమార్,అదనపు ఎస్.పి. ప్రభాకర్ రావు, జిల్లా రెవెన్యూ అధికారి లోకేశ్వర్ రావు, ఆసిఫాబాద్ డి. ఎస్. పి. సదయ్యతో కలిసి ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఆసిఫాబాద్ శాసనసభ నియోజకవర్గంలో ఎన్నికల నిర్వహణపై నోడల్ అధికారులు,సెక్టోరల్ అధికారులు, తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పోలీసు శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సెక్టోరల్ అధికారులు, పోలీసు సెక్టోరల్ అధికారులు తమ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలను సందర్శించి పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని, దివ్యాంగులు, వయోవృద్ధులు, గర్భిణుల కొరకు ప్రతి పోలింగ్ కేంద్రంలో ర్యాంప్ సౌకర్యం ఉండాలని, పోలింగ్ కొరకు కేంద్రాలకు వచ్చే ప్రజలకు త్రాగునీరు, నీడ, ఫ్యాన్లు ఇతర సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ఆసిఫాబాద్ శాసనసభ నియోజకవర్గ పరిధిలో 51 సెక్టార్లు ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో ఎన్నికల నిర్వహణ కొరకు 001-సిర్పూర్ లో 320 పోలింగ్ కేంద్రాలు, 005-ఆసిఫాబాద్ లో 356 పోలింగ్ కేంద్రాలు ఉండగా సహాయక పోలింగ్ కేంద్రాలతో మొత్తంగా 676 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో అవసరమైన ఫర్నిచర్ అందుబాటులో ఉండాలని, ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారుల సమన్వయంతో పని చేయాలని, ప్రతి సెక్టోరల్ అధికారి తన రూట్ ను పరిశీలించాలని తెలిపారు. సమస్యాత్మక, షాడో పోలింగ్ కేంద్రాలను గుర్తించి వివరాలు సమర్పించాలని తెలిపారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రానికి రాలేని 85 సంవత్సరాలు పైబడిన వయవృద్ధులు, దివ్యాంగుల కొరకు హెూమ్ ఓటింగ్ ఏర్పాట్లు చేయాలని, తహసిల్దార్లు తమ పరిధిలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, బూత్ స్థాయి అధికారుల సమన్వయం చేసుకొని ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని, పోలింగ్ కు ముందు రోజు, పోలింగ్ రోజున విధి నిర్వహణలో పూర్తి అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పోలింగ్ రోజున పోలింగ్ ప్రారంభానికి ముందు తప్పనిసరిగా మాక్ పోల్ నిర్వహించాలని, పోలింగ్ రోజున మాక్ పోలింగ్ ప్రక్రియలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలలో సమస్య తలెత్తినట్లయితే వెంటనే పరిష్కరించడానికి కృషి చేయాలని, ఉదయం 7 గంటలకు అసలు పోలింగ్ ప్రారంభించాలని తెలిపారు. సెక్టోరల్ అధికారులకు అందించే చెక్ లిస్ట్, హ్యాండ్ బుక్, చేసేవి-చేయకూడని పనుల సంబంధిత పుస్తకాలను పూర్తిగా చదివి దగ్గర ఉంచుకోవాలని, ఎన్నికల నిబంధనల ప్రకారం పకడ్బందీగా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారులు, సెక్టోరల్ అధికారులు, సెక్టోరల్ పోలీసు అధికారులు, తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థిని ఆత్మహత్యకు కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**- బెల్లంపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఎదుట విద్యార్థులు, విద్యార్థి సంఘాల ఆందోళన - ఎమ్మెల్యే ,ఏ సీ పీ ల జోక్యంతో ఆందోళన విరమించిన విద్యార్థులు.**



**బెల్లంపల్లి, మార్చి 22, సూర్య మేజర్ న్యూస్:**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఎలక్ట్రికల్ ఇన్స్ట్రుమెంటేషన్ (ఏఈఐ) ద్వితీయ సంవత్సరం విద్యార్థిని బి.వైష్ణవి ఇటీవల తన స్వగ్రామంలో ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటనపై బెల్లంపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఎదుట శుక్రవారం రోజున ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు, కళాశాల విద్యార్థులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ ఎస్ యూ ఐ జిల్లా అధ్యక్షుడు ఎర్ర ఆదర్శ వర్ధన్ రాజు, ఏ ఐ బీ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు అల్లి సాగర్ యాదవ్ , ఏ ఐ ఎఫ్ డీ ఎస్ జిల్లా అధ్యక్షుడు సబ్బని రాజేంద్రప్రసాద్, పీ డీ ఎస్ యూ జిల్లా అధ్యక్షుడు రెడ్డి చరణ్ లు మాట్లాడారు. కళాశాలలో ఏఈఐ ద్వితీయ సంవత్సరం చదువుతున్న బి.వైష్ణవి తనతో చదువుతున్న మహేష్ అనే విద్యార్థి జన్మదిన వేడుకలు ఈ నెల 14 న తోటి విద్యార్థులతో కలిసి తరగతి గదిలోనే నిర్వహించి కేక్ కట్ చేసిందన్నారు. ఈ విషయంపై విద్యార్థిని వైష్ణవిని ఏఈఐ విభాగం హెచ్ వో డీ సాంబయ్య, క్లాస్ లెక్చరర్ లు మాలతి, ఫణి కుమార్, హాస్టల్ మేనేజర్ నాగరాజు లు దుర్భాషలాడుతూ తీవ్రంగా మందలించారని వారు ఆరోపించారు. వారి మూలంగానే వైష్ణవి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటనకు కారణమైన డిపార్ట్మెంటల్ హెచ్ వో డీ , ఇతర లెక్చరర్ లపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. విద్యార్థి మహేష్ బర్త్ డే జరిపిన విషయాన్ని హెచ్ వో డీ, లెక్చరర్లు 15న వైష్ణవి తల్లి దండ్రులకు మరుసటి రోజు చెప్పారని తెలిపారు. ఇదే రోజు విద్యార్థిని వారి తల్లిదండ్రులు వారి సొంత గ్రామమైన జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం కల్వపల్లి తీసుకు పోయారని తెలిపారు. తీవ్ర మనస్థాపానికి గురైన విద్యార్థిని వైష్ణవి ఈనెల 17న ఇంట్లో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని వారు పేర్కొన్నారు. వరంగల్ ఎం జీ ఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈనెల 21న వైష్ణవి మృతి చెందిందని వారు పేర్కొన్నారు. వైష్ణవి మృతి కారణమైన కళాశాల డిపార్ట్మెంటల్ హెచ్వోడి సాంబయ్య తో సహా అధ్యాపకులు మాలతి, ఫణి కుమార్ హాస్టల్ మేనేజర్ నాగరాజులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

**ఉద్రిక్తంగా మారిన కళాశాల ప్రాంగణం.....**

బెల్లంపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఎదుట పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో విషయం తెలుసుకున్న బెల్లంపల్లి ఏసిపి ఏ.రవికుమార్ ,వన్ టౌన్ ఇన్స్ పెక్టర్ ఎన్ దేవయ్య, రూరల్ ఇన్స్పెక్టర్ అఫ్జలోద్దీన్ ,వన్ టౌన్ ఎస్సై లు సురేష్, జి రమేష్, టూ టౌన్ ఎస్సై రమేష్ లు హుటాహుటిగా కళాశాలకు చేరుకొని వివరాలు అడిగి తెలుసుకొని విద్యార్థులకు ఏసిపి రవికుమార్ నచ్చజెప్పారు. అయినా వినకుండా విద్యార్థులు దాదాపు మూడు



గంటల పాటు ఆందోళన కొనసాగించారు. విద్యార్థిని వైష్ణవి ఆత్మహత్యకు హెచ్ ఓ డి ప్రధాన కారణమని వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. చివరకు ఎన్ ఎస్ యూ ఐ జిల్లా అధ్యక్షుడు ఎర్ర ఆదర్శ్ వర్ధన్ రాజు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కు ఫోన్ ద్వారా విద్యార్థిని ఆత్మ హత్య చేసుకున్న ఘటనను విన్నవించారు. స్పందించిన ఎమ్మెల్యే విద్యార్థి కుటుంబానికి తగు న్యాయం చేయాలని బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఫోన్ ద్వారా ఏసీపీ రవికుమార్ ను ఆదేశించారు. ఏసిపి కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ హెచ్ వో డి సాంబయ్య ను హాస్టల్ మేనేజర్ నాగరాజు, లెక్చరర్లు ఫణి కుమార్ ,మాలతి లను విద్యార్థుల వద్దకు పిలిపించి ఘటన జరిగిన తీరును విద్యార్థులకు వివరించారు. ఘటనపై ఏమైనా వివరాలు తెలిస్తే విద్యార్థులు చిట్యాల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయవచ్చని ఏ సీ పీ విద్యార్థులకు నచ్చ చెప్పారు. పోలీసులు చేస్తున్న విచారణకు విద్యార్థులు సహకరించాలని సూచించారు. దీంతో విద్యార్థులు తమ ఆందోళనను విరమించారు.

---

### భవిష్యత్ తరాల కోసం
# నీటిని పొదుపుగా వాడాలి




**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**
ఖానాపూర్ మండలంలోని సింగాపూర్ గ్రామంలో రిలయన్స్ ఫౌండేషన్ మరియు డ్రీమ్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రీమ్ సొసైటీ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ చిన్నయ్య మాట్లాడుతూ ప్రతీ నీటి బొట్టును ఒడిసిపట్టి వృథా చేయకుండా కాపాడుకోవాలని అన్నారు. భూగర్భ జలం,తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అవసరం ఉన్నంత వరకే నీటిని పొదుపుగా వాడి భవిష్యత్తు తరాలకు మేలు చేకూరేలా చేయాలని, భూగర్భ జలాలను కాపాడుకోవాలని చెప్పరు. నీటిని సంరక్షించాలని, పొదుపుగా వినియోగించాలని, నీటి వినియోగంలో ఔచిత్యాన్ని ప్రదర్శిస్తూ, ఒక్క బొట్టు కూడా వృధా చేయకూడదని అన్నారు. జల నిధిని అత్యంత విలువైన పెన్నిధిగా భావించి తదనుగుణంగా వినియోగించాలని, విజ్ఞత పాటిస్తూ తెలివిగా నీటిని వినియోగించుకొని నీరు వృధా కాకుండా చూడడంలో కుటుంబ సభ్యులు స్నేహితులు మరియు ఇరుగుపొరుగు వారిలో చైతన్యం తేవాలని అన్నారు. అనంతరం నీటి ప్రతిజ్ఞ ను రైతులతో , కూలీలతో గ్రామస్తులతో చేయించరు. ఈ కార్యక్రమంలో డ్రీమ్ సొసైటీ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ చిన్నయ్య, క్లైమేట్ చాంపియన్, గ్రామ అభివృద్ధి ఫోరమ్ సభ్యులు, తాజా మాజీ సర్పంచ్ రామ కృష్ణ, పంచాయతీ కార్యదర్శి లావణ్య, ఫీల్డ్ అసిస్టెంట్ రవీందర్, రూప్ల నాయక్, రైతులు, కూలీలు పాల్గొనడం జరిగింది.

# ప్రతి ఒక్క కార్యకర్త కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కష్టపడాలి

**- యువజన కాంగ్రెస్ విభాగంలో పట్టణ ముగ్గురు కార్యదర్శుల నియామకం.**

**- బెల్లంపల్లి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ముడిమడుగుల మహేందర్.**

**బెల్లంపల్లి, మార్చి 22, సూర్య మేజర్ న్యూస్:**
బెల్లంపల్లి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ముడిమడుగుల మహేందర్ ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ సమావేశం నిర్వహించడం జరిగింది. రాబోయే లోక్ సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్క కార్యకర్త కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కష్టపడాలని సూచించడం జరిగింది.దానితోపాటు యువజన కాంగ్రెస్ విభాగంలో పట్టణ కార్యదర్శుల నియామకం జరిగింది. దొంత మల్ల శ్రావణ్ కుమార్, సొప్పరి శ్రీకాంత్, సల్మాన్ లను బెల్లంపల్లి యువజన పట్టణ కార్యదర్శులుగా నియమించడం జరిగింది. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పట్టణ అధ్యక్షులు భోగ శ్రావణ్ మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ రాసకట్ల శ్రీమంత్ , ప్రధాన కార్యదర్శి ఆసం అఖిల్ మరియు పట్టణ కార్యదర్శి అభి ,మండల అధ్యక్షులు మరియు ఇతర కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



---

## పశువులను గోషాలకు తరలించాలి

**- మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్య నారాయణ**

**ఖానాపూర్,మార్చి22,సూర్య మేజర్ న్యూస్**
ఖానాపూర్ పట్టణంలో రోడ్లపైన పశువులతో జరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని, శుక్రవారం రోజున ఖానాపూర్ పురపాలక సంఘం కార్యాలయంలో ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం,మున్సిపల్ కమిషనర్ మనోహర్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యజమానులు ఎవరైతే పశువులను రోడ్లపై వదిలిపెట్టారో,వాటి వల్ల రోడ్లపై ప్రమాదాలు జరుగుతున్నాయని,పశువులను తీసుకువెళ్లి ఇంటి వద్ద పెంచుకోవాలని అన్నారు.లేకపోతే రెండు రోజులలో వాటిని గోశాలలకు తరలిస్తామని,ముందస్తు సమాచారంగా చెబుతున్నామని అన్నారు.ఇందులో వైస్ చైర్మన్ కావలి సంతోష్ , కౌన్సిలర్స్ నాయకులు కిషోర్ నాయక్ , జన్నారపు శంకర్,మున్సిపాలిటీ అధికారులు శంకర్,తదితరులు పాల్గొన్నారు.



# ఓటు హక్కు వినియోగం పై అవగాహన ర్యాలీ

**వాంకిడి, మార్చి 22,సూర్య మేజర్ న్యూస్,**
మండల కేంద్రంలో శుక్రవారం మండల సమాఖ్య ఆధ్వర్యంలో ఎన్నికలు, ఓటు హక్కు వినియోగంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వాసులకు ఓటు నమోదు. వినియోగంపై వివరించారు. 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరు ఓటు హక్కు కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐకేపి సీసీలు వేణుగోపాల్, చునార్కార్ విఠల్, భీంరావు, కవిత, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
శనివారం 23 మార్చి 2024



# కార్మికుల రక్షణలో శ్రద్ధ చూపని అధికారులపై చర్యలు తీసుకోవాలి


**- ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్రావు**



**శ్రీరాంపూర్, మార్చ్ 22, సూర్య మేజర్ న్యూస్:**

వరుసగా సింగరేణి గనులలో ప్రమాదాలు చోటు చేసుకోవడంతో కార్మికులు భయాందోళనకు గురవుతున్నారు అని, కార్మికుల రక్షణలో శ్రద్ధ చూపని అధికారుల పైన చర్యలు తీసుకోవాలని జెట్టి శంకర్ రావు ఐ ఎన్ టి యు సి శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షులు శుక్రవారం ఎస్ఆర్పి 1 ని సందర్శించిన అనంతరం అన్నారు. ఆయన మాట్లాడుతూ గనిలో గురువారం రోజున జరిగిన ప్రమాదంలో సత్యనారాయణ అనే హ్యామర్ మెన్ కార్మికుడికి జరిగిన ప్రమాదంలో అతని 2 కాళ్లకు తీవ్ర గాయాలు కావడం జరిగింది అని అన్నారు. శుక్రవారం రోజున మైనలోని కార్మికులను కలిసి జరిగిన ప్రమాదంగురించి కార్మికులు అడిగి తెలుసుకోని మేనేజ్మెంట్ తోటి మాట్లాడడం జరిగింది. ఈ జరిగినటువంటి ప్రమాదానికి పూర్తిగా మేనేజ్మెంట్ బాధ్యత వహించాలని బాధ్యులైన అధికారులపైన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. విషయం ఈ విషయంపై ఇతర ఉన్నత అధికారులతోటి మాట్లాడడం జరుగుతుందని అన్నారు. మేనేజ్ మెంట్ సేఫ్టీ పైన శ్రద్ధ చూపకపోవడం, మార్చి నెల ముగిస్తున్న సందర్భంగా మేనేజ్మెంట్ పూర్తిగా ప్రొడక్షన్ టార్గెట్ మీద శ్రద్ధ చూపడంతో ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ నాయకులు గరిగే స్వామి , కలవెని శ్యామ్, ఏరియా సెక్రటరీలు వెంగల కుమారస్వామి ,రావుల అనిల్, ఏరియా నాయకులు ఎంబడి తిరుపతి ,నీలం సదయ్య , సతీష్ ,ఫిట్ సెక్రెటరీ మధ్యల వెంకటేష్, నాయకులు తిరుపతిరావు,కొట్టె వెంకటేష్,బాలాజీ,స్వామి,మైపాల్ రెడ్డి,ఇతర నాయకులు పాల్గొన్నారు.

# మంచిర్యాల ఆర్డీవో కార్యాలయం ఆస్తుల జప్తుతో స్తంభించిన కార్యకలాపాలు



**మంచిర్యాల టౌన్,మార్చి 22,సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో మంచిర్యాల కోర్టు ఆర్డర్ తో గురువారం ఆర్డీవో కార్యాలయం ఆస్తుల( సామాగ్రి) కోర్టు సిబ్బంది జప్తు చేయడంతో కార్యాలయం సిబ్బంది తమ కార్యకలాపాలు చేసుకోలేకపోయారు. వివరాల్లోకెళితే జిల్లాకు చెందిన కోటపల్ మండలం పారుపల్లి



గ్రామంలో సర్వేనెంబర్ 479, 480 లో గల 27 ఎకరాల 23 సెంట్లు భూమిలో మల్బారి యూనిట్ కోసం అప్పటి ఆర్డీవో (ల్యాండ్ ఆక్వేషన్ ఆఫీసర్) భూ సేకరణ చేపట్టారు. ఈ భూమికి నష్టపరిహారం విషయంలో బాధితులు1982లో కోర్టుని ఆశ్రయించారు. ఈ వివాదం రాష్ట్ర హైకోర్టు దాకా వెళ్లడంతో అక్టోబర్ 4, 2023 వ తేదీన పట్టాదారుడికి రెండు కోట్ల 92 లక్షలు ఆరు నెలల లోపు చెల్లించాలని తీర్పునిచ్చింది. ఆరు నెలల దాటిన పట్టాదారుడికి భూ పరిహారం చెల్లించకపోవడంతో మంచిర్యాల జిల్లా కోర్టు మంచిర్యాల ఆర్డీవో కార్యాలయం ఆస్తులు జప్తు చేయాలని తీర్పు వెలువరించింది. దీంతో బుధవారం కోర్టు సిబ్బంది ఆర్డిఓ కార్యాలయంలోని కుర్చీలు, బల్లలు, కంప్యూటర్లు తదితర సామాన్లు జప్తు చేసి తరలించే ప్రయత్నం చేయగా అధికారుల సంప్రదింపులతో సామాన్ల తరలింపు బుధవారం నిలిచిపోగా,గురువారం కోర్టు సిబ్బంది జప్తు చేసిన సామాగ్రిని కోర్టుకు తరలించారు. కార్యాలయం సిబ్బంది కూర్చోవడానికి కుర్చీలు,బల్లలు,బెంచీలు, కంప్యూటర్లు లేకపోవడంతో తమ కార్యకలాపాలు చేసుకోలేక నిస్సహాయులయ్యారు. కార్యాలయానికి అర్జీలు ఇవ్వడానికి వచ్చిన ప్రజలు,అర్జీదారులు వెనుతిరిగారు.

## అభ్యర్థి సుగుణక్క కు సన్మానం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**జైనూర్,మార్చ్ 22 సూర్య మేజర్ న్యూస్**

కుమ్రంభీం జిల్లా ఆసిఫాబాద్ నియోజకవర్గం, జైనూర్ మండల కేంద్రంలో ఆదిలాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కాంటెస్ట్ అభ్యర్థి సుగుణక్క సన్మానం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. విలేకారుల సమావేశంలో సుగుణక్క మాట్లాడుతున్నా దేశానికి రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి చేయడం కాంగ్రెస్ పార్టీతోనే బడుగు,బలహీన,వర్గాల అభివృద్ధి అవుతుంది అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రజలకు 100 రోజులలోనే సంక్షేమ పథకలను అమలు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుకు పెందోర్ ప్రకాష్,అస్లాం,సాబీర్,కుంరం భుజంగరావ్, కనక గంగారాం తదితరులు పాల్గొన్నారు జైనురు మండల కేంద్రంలో ప్రజా ప్రతినిధులతో కాంగ్రెస్ నాయకులతో కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత మొదటి ప్రయాణంలో తన సుదీర్ఘ ప్రచారంలో భాగంగా జైనురు మండలంలో రావడం జరిగింది.

## నీటిని పొదుపుగా వాడాలి




**కడెం,మార్చి 22, సూర్య మేజర్ న్యూస్:**

ప్రపంచ జల దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్మల్ జిల్లా కడెం మండలంలోని లింగాపూర్ గ్రామంలో గల బిసి బాలుర వసతి గృహంలో బోర్ వెల్ రీచార్జ్ స్ట్రక్చర్ పనులను శుక్రవారం రోజున డిఆర్డిఓ పిడి విజయలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి వర్షపు బొట్టు ఒడిసి పట్టి అనే నినదలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నీటిని పొదుపుగా వాడుకోవలని, వృధాగా నీటిని పోనియ వద్దని విద్యార్తులకు నీటి విలువలను వివరించి, అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ జయదేవ్,ఈసి కవిత, టిఎ కంతరావ్,ఎఫ్ ఏ జెట్టి రాజు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసిన సిడిపివో

**కడెం,మార్చి 22, సూర్య మేజర్ న్యూస్:**

నిర్మల్ జిల్లా కడెం మండలంలోని మారుమూల గిరిజన గ్రామాలైన గంగాపూర్,కుర్రతండా, రాణిగూడెం గ్రామా పంచాయతీ పరిధిలలో గల 7 అంగన్వాడి కేంద్రాలను శుక్రవారం రోజున సిడిపిఓ సరిత ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందించే భోజనాన్ని, అంగన్వాడి రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు,బాలింతలకు,కిశోర బాలికలకు అందించే పోషకాహారలను ఆయా అంగన్వాడి కేంద్రాల టీచర్ల ద్వారా వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి మెనూ ప్రకారం ప్రతి బెన్ఫిషర్ కు ఫుడ్ సప్లమెంటరీ సక్రమంగా అందించాలని అంగన్వాడి సిబ్బందినీ ఆదేశించారు. నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పమన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సహనాజ్ పర్వీన్, అంగన్వాడీ టీచర్లు , తదితరులు పాల్గొన్నారు.



## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి

**జైనూర్ మార్చ్ 22 సూర్య మేజర్ న్యూస్**

నార్నూర్ మండలంలో కుసిగుడా గ్రామంలో జరిగిన మడావి వివాహా వేడుకల్లో అసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి, తో పాటు టిఆర్ఎస్ రాష్ట్ర మహిళా నాయకురాలు మరసుకొల సరస్వతి టిఆర్ఎస్ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఆశీర్వదించి కట్నకానుకలు సమర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ మహిళా నాయకురాలు సరస్వతి, టిఆర్ఎస్ జైనూర్ మండల అధ్యక్షులు ఇంతియాజు లలా, ఎంపీటీసీలు,మాజీ సర్పంచ్లు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఈ నెల 24 న ఖానాపూర్ కు కోదండరాం

**ఖానాపూర్ ,మార్చి22,సూర్య మేజర్ న్యూస్ :**

తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం ఖానాపూర్ పట్టణానికి రానున్నారని టిజేఎస్ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు తిలక్ రావ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 24న ఖానాపూర్ పట్టణంలోని జెకే ఫంక్షన్ హాల్లో నిర్వహించే టిజేఎస్ అదిలాబాద్ పార్లమెంట్ నియోజక వర్గ స్థాయి సమావేశంలో ప్రొఫెసర్ కోదండరాం పాల్గొంటున్నారు అని అన్నారు. ఈ సమావేశానికి టిజేఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు.



# ప్రతి ఒక్క కార్యకర్త కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కష్టపడాలి

**బెల్లంపల్లి, మార్చి 22, సూర్య మేజర్ న్యూస్:**
బెల్లంపల్లి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ సర్వసభ సమావేశం శుక్రవారం రోజున బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఆదేశాల మేరకు, మంచిర్యాల జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సంపత్ రెడ్డి ఆదేశాల మేరకు బెల్లంపల్లి నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ముడిమడుగుల మహేందర్ ఆధ్వర్యంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శులు, మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు మరియు కార్యదర్శు లతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో మహేందర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలలో డోర్ టు డోర్ క్యాంపెనింగ్ చేస్తూ పథకాల గురించి వివరిస్తూ గడ్డం వంశీ కి ఎంపీ టికెట్ రావడం ఆనందకరంగా వ్యక్తం చేస్తూ టపాసులు కాల్చడం జరిగింది. గడ్డం వంశీని భారీ మెజారిటీతో ఎంపీగా గెలిపించి దేశ ప్రధానమంత్రిగా రాహుల్ గాంధీ ని చేయాలని ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ సమావేశానికి బెల్లంపల్లి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శులు అచ్చ శివాజీ వర్మ,మోమిన్ అలీ సమన్వయకర్తలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి



పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రావణ్ భోగ, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీమంత్, బెల్లంపల్లి మండల అధ్యక్షుడు బామండ్ల పెల్లి భరత్,కాసిపేట మండల అధ్యక్షుడు కనుకుల రాకేష్, నెన్నెల మండల అధ్యక్షుడు లౌవుడియ రమేష్ ,తాండూరు మండల అధ్యక్షుడు దేగ స్వామి,పట్టణ ప్రధాన కార్యదర్శి ఆసరి అభిలాష్ ,ఆసం అఖిల్ మరియు పట్టణ కార్యదర్శులు శ్రీకాంత్ ,శ్రావణ్ కుమార్,సల్మాన్,సుస్మిత్ యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ మృతి

**కడెం,మార్చి 22, సూర్య మేజర్ న్యూస్ :**
గత రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో కడెం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రాజ్ కుమార్ మృతి చెందారు. వివరాల్లోకి వెలితే నిర్మల్ జిల్లా కడెం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్‌గా వైద్య సేవలందిస్తున్న నిజామాబాద్ జిల్లా మెండోర మండలంలోని సావెల గ్రామానికి చెందిన డాక్టరు రాజ్ కుమార్ (32) భుక్తాపూర్ గ్రామ సమీపంలో గత రాత్రి 11 గంటలకు కార్ అదుపుతప్పి చెట్టును ఢీకొన్న ఘటనలో అక్కడికక్కడే మృతి చెందినట్లు కడెం వైద్య సిబ్బంది తెలిపారు. ఆయన అకాల మరణం పట్ల కడెం ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు.

### కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ ను సందర్శించిన

## సింగరేణి డైరెక్టర్ సత్యనారాయణ రావు



**శ్రీరాంపూర్, మార్చ్ 22, సూర్య మేజర్ న్యూస్:**
శ్రీరాంపూర్ ఏరియా స్టోర్స్, ఉపరితల గనిలోని కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ ను సింగరేణి డైరెక్టర్ (ఇ అండ్ ఎం ) సత్యనారాయణ రావు, శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి తో కలిసి శుక్రవారం సందర్శించడం జరిగినది. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ ఏరియా స్టోర్స్ లో శ్రీరాంపూర్ ఏరియాకు సంబంధించిన వివిధ గనుల విభాగాలకు కావలసిన అన్ని పనిముట్లు, అందుబాటులో ఉన్నాయా లేదా అని తెలుసుకున్నారు. అలాగే ఉపరితల గనులకు కావాల్సిన భారీ యంత్రాల పనిముట్లు ను వీలైనంత ఎక్కువగా ఉంచుకోవాలని సూచించారు. శ్రీరాంపూర్ ఉపరితల గనిలోని కంట్రోల్ రూమ్ సెకండరీ సైజర్, సీటు కన్వేయర్ బెల్ట్ వద్ద బొగ్గు రవాణా ను ప్రత్యక్షంగా పరిశీలించడం జరిగింది. నిరంతరం బొగ్గు రవాణా చేయాలని సంబంధిత అధికారులను డైరెక్టర్ ఆదేశించారు. ఉపరితల గనులలో పనిచేస్తున్న కార్మికుల కు వేసవికాలం దృష్టిలో ఉంచుకొని తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ స్టోర్స్ మాచరయ్య, జనరల్ మేనేజర్ కేశవరావు, ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్ టి శ్రీనివాస్, డిజిఎమ్ ఏరియా స్టోర్స్ యాదయ్య, డిజిఏఎం ఏరియా వర్క్ షాప్ రవీందర్, గని మేనేజర్ బ్రహ్మాజీ, తదితరులు పాల్గొన్నారు.

### ఇసుక దందాపై

# అధికారులు కొరడా

**- ఇసుక అక్రమ నిల్వలపై విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్ మెంట్, రెవెన్యూ అధికారుల మెరుపు దాడులు - వేరు వేరు(4) డంపుల వద్ద నిల్వ చేసిన సుమారు 300 టన్నులు ఇసుక స్వాధీనం - రెండు ఇసుక లారీలు,ఒక జెసిబి సీజ్, పలువురిపై కేసు నమోదు**



**ఆసిఫాబాద్ ప్రతినిధి 22 మార్చ్ సూర్య మేజర్ న్యూస్**
కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా, మార్చ్ 22 : రీజినల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్ మెంట్ ఎస్పీ ఎస్.అచ్చేశ్వర్రావు ఆదేశాల మేరకు రెబ్బెన మండలంలోని పలు ప్రాంతాలలో అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంపులు పట్టుకున్నాట్టుగ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్ మెంట్ సిఐ ప్రశాంత్ రావు తెలిపారు.అనంతరం మండలములోని వివిధ ప్రాంతాలలో అక్రమ రవాణా కు సిద్ధంగా ఉన్న సుమారు 300 ట్రాక్టర్ల ఇసుక డంపులను రెవెన్యూ అధికారులు తో కలిసి సీజ్ చేసినట్టు సిఐ లు వరుణ్ ప్రసాద్, ప్రశాంత్ రావు, తెలుపుతూ వారి సిబ్బంది ఎస్సై నారాయణ పీ.సీ లు అశోక్,అనిల్,సంపత్ లు పాల్గొన్నట్టు వెల్లడించాడు.





## ఈనెల 26న స్థాయి సంఘ సమావేశాలు

**- జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి**

ఆసిఫాబాద్ ప్రతినిధి 22 మార్చ్ సూర్య మేజర్ న్యూస్
జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఈ నెల 26వ తేదీన స్థాయి సంఘ సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 26వ తేదీ ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు స్థాయి సంఘం-7 (పనులు), స్థాయి సంఘం-1 (ప్రణాళిక, ఆర్థిక), 12.30 గంటల నుండి 1.30 గంటల వరకు స్థాయి సంఘం-2 (గ్రామీణ అభివృద్ధి), 1.30 గంటల నుండి 2.30 గంటల వరకు స్థాయి సంఘం-3 (వ్యవసాయం), 3 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు స్థాయి సంఘం-4 (విద్య, వైద్యం), 4 గంటల నుండి 5 గంటల వరకు స్థాయి సంఘం-5 (మహిళా సంక్షేమం), 5 గంటల నుండి 6 గంటల వరకు స్థాయి సంఘం-6 (సాంఘిక సంక్షేమం) సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని, గౌరవ సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలతో సకాలంలో హాజరుకావాలని తెలిపారు.

# దేశ ఉజ్వల భవిష్యత్తు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యపడుతుంది

**- కాంగ్రెస్ పార్టీ అదిలాబాద్ పార్లమెంటరీ నాయకురాలు ఆత్రం సుగుణక్క**

**జైనూర్ మార్చ్ 22 సూర్య మేజర్ న్యూస్**
దేశ ఉజ్వల భవిష్యత్తు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యపడుతుందని కాంగ్రెస్ పార్టీ అదిలాబాద్ పార్లమెంటరీ నాయకురాలు ఆత్రం సుగుణక్క అన్నారు. శుక్రవారం ఆసిఫాబాద్ జిల్లా జైనూరు మండలంలోని గౌరీ షేకు కూడా గ్రామాలను సందర్శించారు. గౌరీ గ్రామంలో గ్రామస్తులు ఆమెను శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆత్రం సుగుణక్క మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరఫున తాను బరిలో ఉన్నానని తెలిపారు. ఎంపీగా ఆదరిస్తే ప్రాంత అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామస్తులతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మతతత్వం తో ప్రజల మధ్య భేదాలను ఏర్పాటు చేస్తూ దేశాన్ని బలహీనంగా మారుస్తుందన్నారు. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంలో మండల కో ఆప్షన్ సభ్యుడు ఫెరోజ్ ఖాన్, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు షేక్ రషీద్, గ్రామ పెద్దలు వహాబ్, హమీద్, బడే మియా, కాంగ్రెస్ నాయకులు తాజొద్దీన్, వసిం, షకీల్ హుసేని, కనక గంగారం, సన్ రైస్ ఫౌండేషన్ ఆసిఫాబాద్ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ముజాహిద్, గ్రామస్తులు ఉన్నారు.

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసిన

## పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ

**బెల్లంపల్లి, మార్చ్ 22, సూర్య మేజర్ న్యూస్:**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నివాసంలో శుక్రవారం గడ్డం వంశీకృష్ణ కు పెద్దపల్లి ఎంపీ టికెట్ ఇచ్చిన సందర్భంగా బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకట్ స్వామి, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడారు మా పైన విశ్వాసంతో ఎంపీ టికెట్ ఇచ్చినందుకు భారీ మెజారిటీతో గెలిపించి తీరుతామని వారు అన్నారు.



## పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

**చింతలమానేపల్లి,మార్చి22,సూర్య మేజర్ న్యూస్ :**

పౌష్టికాహారంతోనే తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని ఐసిడిఎస్ సిడిపిఓ విజయలక్ష్మి అన్నారు. చింతలమానేపల్లి మండలంలోని కర్జవెల్లి గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవాలు కార్యక్రమంలో భాగంగా పోషన్ పక్వాడ కార్యక్రమం



నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తల్లీ, బిడ్డలు ఆరోగ్యంగా ఉండాలంటే పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని, గర్భిణీలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం గర్భిణీలకు సీమంతాలు నిర్వహించారు. పలు పౌష్టిక పోషక విలువలతో కూడిన ఆహారం గర్భిణీలు, బాలింతలకు అందజేశారు. కార్యక్రమంలో చింతలమానెపల్లి, కౌటాల, బెజ్జూర్ ఐసిడిఎస్ సూపర్వైజర్లు శంకరమ్మ, సాహెరా బేగం, అరుణ రెడ్డి, అంగన్వాడీ టీచర్లు మంగళ, వీణ, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా బిఆర్ఎస్ పార్టీ - జడ్పిటిసి అజయ్ కుమార్

**వాంకిడి, మార్చి 22,సూర్య మేజర్ న్యూస్,**

వాంకిడి మండల కార్యకర్తలకు బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు అండగా నిలుస్తుందని జెడ్పిటిసి అజయ్ కుమార్ అన్నారు. హైదరాబాద్ లోని ఈఎన్టి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న



బిఆర్ఎస్ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకుడు రాజ్ కుమార్ ను శుక్రవారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే కోవ లక్ష్మీ ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడి రాజ్ కుమార్ గొంతు ఆపరేషన్ చేయించడం జరిగిందని అన్నారు.ఈ విషయం తెలుసుకున్న వెంటనే ఆసుపత్రికి వెల్లి కుటుంబ సభ్యులతో మాట్లాడి బాగోగులు తెలుసుకోవడం జరిగిందని అన్నారు పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు భవిష్యత్తు ఉంటుందని తెలిపారు.

## రోడ్డు నాణ్యతను పరిశీలించిన తర్వాతనే నిధులను మంజూరు చేయండి-కుబీర్ మండల సోషల్ జస్టిస్ ఫర్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ చైర్మన్ సాప పండరి

**కుబీర్,మార్చ్ 22,సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కుబీర్ గ్రామానికి ఎన్ఆర్ఈజీఎస్ పరిధిలో ఎన్ని రోడ్లు మంజూరు అయ్యాయి,వాటి



నాణ్యత,వారు వాడిన ముడి సరకును క్వాలిటీ కంట్రోల్ మిషన్ ధ్వారా నాణ్యత పరిశీలన చేసి,ఎన్ని ఇంచులు రోడ్డు వేశారో గమనించి వాటికి మాత్రమే నిధులు మంజూరు అయ్యేటట్టు చెయ్యాలని కోరుతూ కుబీర్ మండల సోషల్ జస్టిస్ ఫర్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ చైర్మన్ సాప పండరి నిర్మల్ జిల్లా ఈఈ శంకరయ్య కు వినతి పత్రం అందించారు. అంతేకాకుండా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వృధా కాకుండా చూడలని కోరారు.

## పారా మిలిటరీ దళాల ఫ్లాగ్ మార్చ్ జెండా ఊపి ప్రారంభించిన జిల్లా ఎస్పీ

### సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పై ప్రత్యేక దృష్టి - శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా ప్రజలు సహకరించాలి



**ఆసిఫాబాద్ ప్రతినిధి 22 మార్చ్ సూర్య మేజర్ న్యూస్**

రాబోయే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎలాంటి వర్గ బేధాలు లేకుండా అల్లర్లు జరుగకుండా ప్రజలంతా సహకరించాలని జిల్లా ఎస్పీ కె సురేష్ కుమార్ అన్నారు. అసిఫాబాద్ పట్నంలోని కొమురం భీం చౌక్ వద్ద పారా మిలిటరీ దళాల ఫ్లాగ్ మార్చ్ ను జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా పారా మిలిటరీ దళాలతో కలిసి పట్టణంలోని అంబేద్కర్ చౌక్ , పొట్టి శ్రీరాములు విగ్రహం, వివేకనంద విగ్రహం, మార్కెట్ ఏరియా వీధుల గుండా కవాతు లో పాల్గొన్నారు. అనంతరం పారామీటర్ దళాల కోసం ఏర్పాటుచేసిన సదుపాయాలను పరిశీలించి వారికి ఎన్నికలకు సంబంధించి తగు సూచనలు చేశారు. ఎస్పీ మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ సూచించిన గైడ్లెన్స్ ప్రకారం విధులు నిర్వహించాలని,రాబోయే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఇప్పటి నుండే సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పై ప్రత్యేక దృష్టి సాధించడం జరిగిందని అన్నారు .ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన, గొడవలు సృష్టించాలని చూసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని హెచ్చరించారు. గ్రామంలోని ప్రజలంతా ఎలాంటి గొడవలు లేకుండా ప్రశాంతంగా ఉన్నప్పుడే గ్రామము, జిల్లా అభివృద్ధి చెందుతుందని కావున ప్రజలంతా వర్గ బేధాలు లేకుండా శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా సహకరించాలని ఒకరికి ఒకరు కలిసి మెలిసి సామరస్యంగా ఉండాలని తెలిపారు. ప్రజలంతా ఎలక్షన్ సమయంలో పోలీసు వారికి సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ పాటు అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ డిఎస్పి సదయ్యా ,సీఐలు సతీష్ శ్రీనివాస్ చిట్టిబాబు,ఎస్ఐలు ,సిబ్బంది పాల్గొన్నారు.



## ఎన్నికల కోడ్ నేపథ్యంలో వాహనాల తనిఖీలు




**లక్ష్మణ చాంద మార్చి 22,సూర్య మేజర్ న్యూస్:**

లోక్ సభ ఎన్నికల కోడ్ నేపథ్యంలో శుక్రవారం రోజున లక్ష్మణ చాంద నుండి చామనపల్లి వెళ్ళు మార్గంలో సిఐ నవీన్ కుమార్ స్థానిక ఎస్సై శ్రీకాంత్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు చేస్తుండగా సుదర్శన్ అనే వ్యక్తి బైక్ పైన వెళ్తుండగా ఆయనను తనిఖీ చేయడంతో అతని దగ్గర లక్ష పదివేల రూపాయలు నగదును స్వాధీనం చేసుకున్నారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో 50 వేల రూపాయలకు మించి ఉండకూడదని కావున సీజ్ చేసిన డబ్బును కలెక్టరేట్‌లో గ్రీవియన్స్ కమిటీ నందు డిపాజిట్ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీపీ ప్రోత్సాహంతో అధికారులు పెన్షన్ నిలిపివేయడం సరికాదు

**చింతలమానేపల్లి,మార్చి22,సూర్య మేజర్ న్యూస్ :**

చింతలమానేపల్లి ఎంపీపీ డుబ్బుల నానయ్య ప్రోత్సాహంతో అధికారులు గీతా కార్మికుడినైన తన పెన్షన్ నిపివేయడం సరికాదని మండల కేంద్రానికి చెందిన గీతా కార్మికుడు రామగొని నీలాగౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కొన్ని ఏండ్ల నుండి గీతా కార్మికుడుగా వచ్చే తన పెన్షన్ను ఎంపీపీ నానయ్య అధికారులకు చెప్పి అధికార బలం ఉపయోగించి పెన్షన్ నిలిపి వేయించారన్నారు. ఎంపీపీ భార్యకు బోదకాలు లేకున్నా తప్పుడు సర్టిఫికెట్లు పెట్టి గత కొన్ని ఏండ్ల నుంచి పెన్షన్ పొందుతున్నట్లు ఆరోపించారు. డుబ్బుల నానయ్య తనపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నట్లు ఆరోపించారు. దీని విషయంలో అధికారులకు ఫిర్యాదు చేశామని వెంటనే తనకు నిలిపి వేసిన పింఛను మంజూరు చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఆయన వెంట మండల నాయకులు డోకే రాజన్న ఉన్నారు.



## వుమెన్ అచీవర్స్ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

**మంచిర్యాల,మార్చి22,సూర్య మేజర్ న్యూస్ :**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వంచే వుమెన్ అచీవర్స్- 2024 అవార్డు అందుకున్న మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఎసిసి- 3 అంగన్ వాడీ టీచర్ ఎన్. పద్మను శుక్రవారం యాదవ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు పెండ్లి అంజయ్య యాదవ్ శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంగన్ కేంద్రం ద్వారా ఉత్తమ సేవలు అందిస్తున్న టీచర్ పద్మకు ప్రభుత్వ పురస్కారం రావడం హర్షణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ హక్కుల పోరాట సమితి పట్టణ అధ్యక్షుడు పర్శ రాజన్న యాదవ్, నాయకులు బూస మహేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



## కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ సిబ్బందికి గ్రేహౌండ్స్ ప్రత్యేక శిక్షణ


### - శిక్షణను పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ సురేష్ కుమార్

**ఆసిఫాబాద్ ప్రతినిధి 22 మార్చ్ సూర్య మేజర్ న్యూస్**

కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ సిబ్బందికి అసిఫాబాద్ ఏఆర్ హెడ్ క్వార్టర్స్ నందు వారం రోజులపాటు జరుగుతున్న గ్రేహౌండ్స్ ప్రత్యేక శిక్షణను జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ శుక్రవారం పర్యవేక్షించారు. జిల్లా ఎస్పీ కే సురేష్ కుమార్ సిబ్బంది తో కలిసి మధ్యాహ్నా భోజనం చేయడం జరిగింది. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ .. పోలీస్ సిబ్బంది శారీరిక దారుఢ్యం కోసం,



మావోయిస్టు కదలికలపై ప్రత్యేక నిఘా కోసం ఈ ట్రైనింగ్ ఎంతో ఉపయోగపడుతుందని ఎస్పీ అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీస్ సిబ్బంది నిర్వహించాల్సిన బాధ్యతలు వెహికల్ తనిఖీల్లో తీసుకోవలసిన, మెలకువలు నేర్చుకోవడానికి ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు , చెక్ పోస్ట్ ల వద్ద డ్యూటీలు, వాహనాల ముమ్మర తనిఖీలు, ఇతర పోలీస్ సంబంధిత విధుల



నిర్వహణకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ప్రభాకర్, డి.ఎస్.పి సదయ్య, సీఐ సతీష్ ,ఆర్.ఐ అడ్మిన్ పెద్దన్న, ఆర్ఎస్ఐలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నాగోబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు

**ఇంద్రవెల్లి,మార్చి22,సూర్య మేజర్ న్యూస్ :**

ఆదిలాబాద్ పార్లమెంట్ నుంచి బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా బరిలో దిగుతున్న లిఆదివాసీ ముద్దు బిడ్డ ఆత్రం సక్కు కేస్లాపూర్ లోని నాగోబా ఆలయంలో నాగోభా ఆశీర్వాదము కొరకు విచ్చేసిన సందర్భంలో ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతో నాగోభ దేవాలయ అభివృద్ధికి , ఆదివాసుల సంస్కృతి సాంప్రదాయాలకు పెద్ద పీఠ వేస్తూ ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధిలో ముందుంచామని,మీ బిడ్డగా నన్ను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని నాగోభ ఆశీర్వాదముతో తప్పక గెలుస్తా అని పేర్కొన్నారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శాలువతో ఘనంగా సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,ఆదివాసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలు స్వేచ్ఛాయుతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి

### - ఏసీపీ ప్రకాష్

**శ్రీరాంపూర్, మార్చ్ 22, సూర్య మేజర్ న్యూస్:**

రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీనివాసులు ఆదేశాల మేరకు మంచిర్యాల డిసిపి అశోక్ కుమార్ పర్యవేక్షణలో మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్ ఆధ్వర్యంలో శుక్రవారం పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మంచిర్యాల జోన్ పరిధిలోని, సిసిసి నస్పూర్ పి ఎస్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనల జరగకుండా శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా, ప్రజలు తామ ఓటు హక్కు వినియోగించుకునెలా వారిలో నమ్మకం,భరోసా, భద్రత కలిగేలా,



సిసిసి నస్పూర్‌లో జిటి హాస్టల్ నుండి షిర్కే, రాయల్ టాకీస్ చౌరస్తా, సిసి కార్నర్ మీదుగా తెలంగాణ చౌరస్తా వరకు పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలచే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ముఖ్యంగా సమస్యాత్మక ప్రాంతాల పై ప్రత్యేక దృష్టి సారించి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని, ప్రజలందరూ స్వేచ్ఛాయుతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ఎవరైనా



అల్లర్లు సృష్టించాలని చూస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఏసీపీ తెలిపారు. ఎన్నికల లో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా పారదర్శకంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు.ఈ ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమంలో మంచిర్యాల సి ఆర్ పి ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ ఏ కే పాండే, మంచిర్యాల రూరల్ సి. ఐ అశోక్, నస్పూర్ ఎస్. ఐ రవికుమార్, జితేందర్, హాజీపూర్ ఎస్.ఐ సురేష్, మొత్తం 100 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్పీ,డి. ఎస్. పి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఫ్లాగ్ మార్చ్.

**నేరడిగొండ మార్చ్ 22సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలో శుక్రవారం రోజున జిల్లా ఎస్పీ గౌస్ హలం ఆధ్వర్యంలో ఆర్ ఏ ఎఫ్, సి ఆర్ పి ఎఫ్ బలగాలతో మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ నుండి అంబేద్కర్ చౌరస్తా మీదుగా వడూర్ రోడ్డు నుండి మండల రెవెన్యూ కార్యాలయం రోడ్డు వరకు పోలీసు ఫ్లగ్ మార్చ్ నిర్వహించారు వారు మాట్లాడుతూ ఎన్నికల కోడ్ నిబంధనలో భాగంగా శాంతి భద్రతల దృశ్య ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మాట్లాడారు, ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గౌస్ హలం, డి.ఎస్.పి నాగేంద్ర బోథ్ ఇచ్చోడ సీ ఐ లు నేరడిగొండ బోథ్ ఇచ్చోడ ఎస్సైలు పాల్గొన్నారు.



## చోరీకి పాల్పడిన దొంగలను అరెస్టు చేసిన పోలీసులు



**మంచిర్యాల టౌన్,ఫిబ్రవరి 22,సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ బన్సీలాల్ తెలిపిన వివరాల ప్రకారం హమాలివాడ చిన్న మైసమ్మ గుడి సమీపంల 08.02.2024 మాదంశెట్టి ప్రభాకర్ పై రాళ్ళతో తలపై కొట్టి దొంగతనం కిచ్చి అర్జు అరెస్టు చేసి కోర్ట్ లో హాజరు పరిచామన్నారు. మరో నిందితుడు రాథోడ్ భవన్ తప్పించుకొని తిరుగుతుండగా రామగుండం కమీషనరేట్ సీపీ,మంచిర్యాల డీసీపీ,మంచిర్యాల ఏసీపీ ఆదేశానుసరం పోలీస్ సిబ్బందిని టీమ్ లుగా ఏర్పాటు చేసి తన ఇంటి పరిసరాలలో నిఘా పెట్టగా అట్టి తన ఇంటికి రావటం గమనించి సిబ్బంది పట్టుకొని కోర్ట్ లో హాజరు పరిచామని సీఐ తెలిపారు.

## మహిళా ఉద్యోగులకు సౌకర్యాలు కల్పించాలి

### - ఏఐటీయుసి నాయకులు

**మందమర్రి టౌన్, మార్చి 22, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి ఏరియాలోని వివిధ గనులు, డిపార్ట్ మెంట్‌లలో విధులు నిర్వహిస్తున్న మహిళ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించి, వారికి సౌకర్యాలు కల్పించాలని కోరుతూ ఏఐటియుసి నాయకులు ఏరియా జనరల్ మేనేజర్ కు శుక్రవారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ మాట్లాడుతూ ఏరియాలోని గనులు, డిపార్ట్మెంట్, కార్యాలయాలలో క్లరికల్ మహిళ విభాగాలలో పనిచేసే ఉద్యోగులకు సరైన వసతులు లేక ఉద్యోగులు చాలా ఇబ్బందికి గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫర్నిచర్స్. చైర్స్ ప్రింటర్స్, సీలింగ్ ఫ్యాన్స్, కూలర్స్, అవసరం ఉన్నచోట ఏసి లు సమాకూర్చాలని, తదితర సమస్యలతో కూడిన వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ. దాగం మల్లేష్, రామకృష్ణాపూర్ బ్రాంచ్ సెక్రటరీ అరకొండ ఆంజనేయులు, దాసరి తిరుపతి గౌడ్, బ్రాంచ్ సహాయ కార్యదర్శి లక్ష్మీనారాయణ, ఎస్ నాగేశ్వరరావు, గుల్ల శ్రీనివాస్, సత్యనారాయణ, బాలయ్య, నాయకులు ఫిట్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## సోన్ మండల్ కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గం ఎన్నిక

**సోన్, మార్చి 22 సూర్య మేజర్ న్యూస్:**

నిర్మల్ డిసిసి అధ్యక్షుడు శ్రీహరి రావు ఆదేశాల మేరకు శుక్రవారం సోన్ మండల్ కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోన్ మండల్ కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గంలో మండల ప్రెసిడెంట్ గా నక్కల మధుకర్ రెడ్డి (పాక్ పట్ల), జనరల్ సెక్రటరీగా అల్లూరి రాజు రెడ్డి (మాదాపూర్), వైస్ ప్రెసిడెంట్ గా సముందర్ పెల్లి సాయన్న (సోన్), గడ్డం స్వామి (న్యూ వెల్మల్), జనరల్ సెక్రటరీలుగా తిరుమల భోజన్న (సిద్ధిలకుంట), కొప్పుల నర్సారెడ్డి (బొప్పారం), వైస్ సెక్రటరీగా సోలంకి కృష్ణ (గాంధీనగర్), ట్రెజరర్ గా నేరడి శివరాం (సాకేర), జెయింట్ సెక్రటరీగా దర్శనం లింగన్న (గంజాల్), అడ్వైజర్ గా నీలసారం లింగన్న (కూచంపల్లి), మైనార్టీ సెల్ మెంబర్ గా అబుత్ (సోన్), ఈసీ సెల్ మెంబర్లుగా విశ్వనాథ్ (మాదాపూర్), బర్ల భూమా రెడ్డి (జాఫ్రాపూర్), పుట్టి విట్టల్ (కడ్తాల్) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.



## మద్యం అధిక ధరలకు విక్రయాలు



**కాగజ్‌నగర్,మార్చి22,సూర్య మేజర్ న్యూస్**

కాగజ్ నగర్ ఆబ్కారీ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఉన్న మద్యం దుకాణాల్లో కొంతమంది వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ అధిక ధరలకు మద్యం విక్రయాలు జరుపుతున్నారని, మందు బాబులను అందిన కాడికి దోచుకుంటున్నారని ఆరోపిస్తూ శుక్రవారం పలువురు కాగజ్నగర్ ఆబ్కారి స్టేషన్ హౌస్ ఆఫీసర్ (సీఐ) శ్యాముల్ జాన్ ను కలిసి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు.చింతలమానేపల్లి మాజీ జడ్పీటీసి సభ్యుడు ఎలుముల మల్లయ్య, గ్రామస్థులు దేవాజీ, రాంగిరి శంకర్, సంజీవ్, పర్వతాలు, జి.సత్తయ్య, పత్రు, రాజు తదితరులు కాగజ్ నగర్ ఎక్సైజ్ స్టేషన్ కు చేరుకొని సీఐ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చింతల మానేపల్లి మండలం గూడెం మద్యం దుకాణం యజమాని అధిక ధరలకు మద్యం విక్రయాలు జరుపుతున్నారని, ప్రతి బ్రాండ్ సీసాపై అధిక ధరలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అధిక ధరలకు మద్యం వికయాలు జరుపుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. లేని పక్షంలో ఉన్నతాధికారుల కు ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు.

## కాంగ్రెస్ అకౌంట్లోను సీజ్ చేయడం దుశ్చర్య -ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ శిందే ఆనందరావు పటేల్

**భైంసా,మార్చ్ 22,సూర్య మేజర్ న్యూస్**

బైంసా పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదాయపన్ను శాఖ పేరుతో కాంగ్రెస్ పార్టీ యొక్క బ్యాంకు ఖాతాలను సీజ్ చేయడాన్ని నిరసిస్తూ ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ శిందే ఆనందరావు పటేల్ నాయకత్వంలో మెమోరడం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అకౌంట్ ని సీజ్ చేయడం అంటే ప్రజాస్వామ్య విలువలను ప్రభావితం చేయడమేనని,ఎన్నికల సమయంలో ఇలాంటి రూపాయి ఖర్చు చేయకుండా అకౌంట్ లు సీజ్ చేయడము అప్రజాస్వామికంగా భావిస్తూ వారు ఆవేదన వ్యక్తం చేశారు.రాజకీయ పార్టీలకు విరాళాల పేరుతో వచ్చే నిధులకు ఎలాంటి ఆదాయ పన్నులు వర్తించవని ఆయన గుర్తు చేస్తూ,గత రెండు ఎన్నికలల్లో బిజెపి పార్టీకి వచ్చినటువంటి నిధులకు ఎలాంటి ఆదాయపన్ను చెల్లించడం లేదని, బిజెపి పార్టీ అకౌంట్లను కూడా సీజ్ చేయాలని వారు కోరారు.రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి,జిల్లా ఇన్చార్జి మంత్రి ధనసరి సీతక్క,జిల్లా పార్టీ అధ్యక్షులు కుచాడి శ్రీహరి రావు,టీపిసిసి ప్రధాన కార్యదర్శి సత్తు మల్లేష్ పిలుపు మేరకు భైంసా పట్టణంలోని రెవెన్యూ డివిజన్ ఆఫీసర్ కార్యాలయంలో మెమోరడం అందజేసినట్టు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో భైంసా పట్టణ అధ్యక్షులు నడిమిశెట్టి భూమన్న,ఉపాధ్యక్షులు అహ్మద్ ఖాన్, కుబీర్ మండల పార్టీ అధ్యక్షులు రాథోడ్ జయరాం నాయక్, భైంసా రూరల్ అధ్యక్షులు దొడ్డికింది రామేశ్వర్,ఎన్ ఎస్ యు ఐ నిర్మల్ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు అంజద్ షేక్,మైనార్టీ నియోజవర్గ నాయకులు జావిద్ ఖాన్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కుబీర్ సూర్యవంశి విలాస్ పాటిల్,మైనార్టీ నాయకులు అంజాత్ ఖాన్,కుబీర్ మండలం ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ వెన్నెల సతీష్,ఎస్టీ సెల్ అధ్యక్షులు చౌహన్ రోహిదాస్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ మద్యం పట్టివేత

**ముధోల్:22మార్చ్,సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని గన్నోర,బోరిగాం గ్రామాల్లో అక్రమంగా నిల్వచేసి న మద్యం బాటిళ్లను శుక్రవారం పట్టుకున్నట్లు ఎస్సై సాయికిర ణ్



తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం ఎన్నికల కోడ్ ఉన్నందున బోరిగాం గ్రామంలో 29 లీటర్లు మద్యం విలువ రూ .29,000,గన్నోర గ్రామంలో 24 లీటర్లు మద్యం రూ.26వేల, ఇంట్లో నిల్వ చేసిన మద్యం బా టిళ్లను ముందస్తు సమాచారం మేరకు పట్టుకున్నట్లు పేర్కొన్నా రు.ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## నియోజకవర్గం అభివృద్ధికి మొదటి ప్రాధాన్యత అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

**ముధోల్,22మార్చ్,సూర్య, మేజర్ న్యూస్**

ముధోల్ నియోజకవర్గ కేంద్రాని కి మొట్టమొదటి ప్రాధాన్యతను ఇచ్చి,నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ఎ మ్మెల్యే



రామారావు పటేల్ కు బీజేపీ నాయకులు,నియోజక వర్గ గ్రామస్తులు ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు. శుక్రవారం నియోజకవర్గ కేంద్రమైన ముధో ల్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యా లయంలో ఏర్పాటు చేసిన స మావేశంలో బీజేపీ నాయకు లుమాట్లాడారు.నియోజకవర్గంలో గడిచిన వంద రోజుల్లో రూ.140 కోట్ల నిధులను తీసు కొచ్చి పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.ముధోల్లో నూ తన ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణ పనులు అర్ధాంతరంలో నిలి చిపోవడం చాలా బాధాకర మని పేర్కొన్నారు.ఇట్టి భవన నిర్మాణం పనులను తొందర్లోనే చేపట్టే విధంగా ఎమ్మెల్యేను వి న్నవించడం జరిగిందన్నారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే రామారావు పటేల్ నిలిచిపో యిన ఆసుపత్రి భవన నిర్మాణ పనులు తో పాటు మండల కేం ద్రానికి ప్రత్యేక నిధులతో అగ్రిక ల్చర్ డిప్లొమా కాలేజ్ ,మార్కెట్ యార్డ్ నిర్మిస్తానని ఎమ్మెల్యే హా మీనిచ్చినట్లు తెలిపారు. నియో జకవర్గ అభివృద్ధికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తీరుస్తారని వారు పేర్కొన్నా రు.కార్యక్ర మంలో ముధోల్ మండల బీజేపీ అధ్యక్షులు కోరి పోతన్న, ముధోల్ మండల ఇ న్చార్జి తాటివార్ రమేష్, కిసా న్ మోర్చా జిల్లా అధ్యక్షులు ముత్యంరెడ్డి,మాజీ ఎంపీటీసీ ప్రవీణ్ దేశాయ్ మాజీ ఉపస ర్పంచ్ దశరథ్ ,నాయకులు సప్పటోళ్ల పోతన్న,గంగా ప్రసా ద్, సాయినాథ్,శివరాం, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## బాధితులకు సెల్ఫోన్ల అప్పగింత

**నిర్మల్ మార్చి 22, సూర్య మేజర్ న్యూస్**






నిర్మల్ జిల్లా కేంద్రంలో పలువురు బాధితులు ఇటీవల పోగొట్టుకున్న సెల్ఫోన్లు రికవరీ చేసి 650 సెల్ఫోన్లను బాధితులకు అందజేసినట్లు జిల్లా ఎస్పీ జానకి షర్మిల తెలిపారు. ఇటీవల జిల్లా కేంద్రంలో అనేకంగా సెల్ఫోన్ దొంగతనాలు జరుగుతున్నాయని అలాంటి వారిపై పోలీసుశాఖ నిఘా ఉంచిందని తెలిపారు. ఎవరైనా సెల్ఫోన్ పోగొట్టుకున్నట్లయితే స్టేషన్లో సంప్రదించాలని సూచించారు.

## నలబై వేల విలువ గల గంజాయి పట్టివేత

### - అసాంఘిక కార్యకలాపాలపై పోలీసుల నిఘా ఎల్లప్పుడూ ఉంటుంది..సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి



**మందమర్రి టౌన్, మార్చి 22, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి పట్టణంలో గంజాయి తరలిస్తున్న ఇద్దరు యువకులను టాస్క్ ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నామని, అసాంఘిక కార్యకలాపాలపై పోలీసుల నిఘా ఎల్లప్పుడూ ఉంటుందని మందమరి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్సై తో కలిసి, సిఐ కేసు వివరాలను వెల్లడించారు. గంజాయి తరలిస్తూ స్టేషన్ పరిధిలోని చెంచు కాలనికి చెందిన ఆవుల షారుక్ (19) అనే యువకుడిని, గంజాయి అమ్ముతున్న గంగాధర్ అనే యువకుడిని అరెస్ట్ చేసి రూ-40000 విలువగల గంజాయి స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. గంజాయి తరలిస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించగా అతని వద్ద 1100 గ్రాముల గంజాయి లభించిందని, పట్టుబడిన యువకుడిని విచారించగా గత కొంతకాలంగా తన సోదరుడు లాడెన్ తో కలిసి ఈ వ్యాపారం కొనసాగిస్తున్నానని, తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతో మహారాష్ట్రలోని చంద్రపూర్ నుంచి గంజాయిని తక్కువ ధరకు తీసుకువచ్చి ఇక్కడ అధిక లాభంతో అమ్ముతున్నట్లు తెలిపారు.అనంతరం మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్, మంచిర్యాల డిసిపి ఆదేశాల మేరకు గంజాయి విక్రయించే వారిపై, అదేవిధంగా గంజాయి తాగే వారిపై ఎల్లప్పుడూ నిఘా పెడుతున్నామని, వారిపైన చట్టరీత్యా కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. చేడు వ్యసనాలకి కొన్ని పరిస్థితుల ప్రభావం వల్ల జల్సాలకు అలవాటు పడి డబ్బు సంపాదనే ప్రధాన లక్ష్యంగా చేసుకుని జీవించే కొన్ని అసాంఘిక శక్తుల వల్ల యువత పెడదారి పడుతున్నదని, విద్యాసంస్థలలో ఎన్డిపిఎస్ చట్టం గురించి విస్తృతంగా అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడంతో పాటు విద్యార్థులను చైతన్యవంతులను చేసి భవిష్యత్తులో వారు, వారి సహచరులు మాదకద్రవ్యాలను వినియోగించకుండా కాపాడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని, తల్లిదండ్రుల ఆశయాలను తుంగలో తొక్కి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని యువతకు సీఐ సూచించారు.

### 500 గ్రాముల గంజాయి లభ్యం

మారుతి నగర్ కు చెందిన మక్కల గంగాధర్ (18) అనే యువకుడు చెంచు కాలనీ సమీపంలో గంజాయి అమ్ముతున్నట్లు సమాచారం రావడంతో మందమరి ఎస్సై రాజశేఖర్ తన సిబ్బందితో తనిఖీలు నిర్వహించగా అతని వద్ద 500 గ్రాముల గంజాయి లభ్యమయిందని, ఇరువురిపై వేరు వేరుగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు.

## నలుగురు పేకాట రాయుల్ల అరెస్టు

**మందమర్రి టౌన్, మార్చి 22, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని గాంధీనగర్ లో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను శుక్రవారం అరెస్టు చేశామని ఎస్ఐ ఎస్ రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ నమ్మదగిన సమాచారం మేరకు తన సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించగా గాంధీనగర్ చెందిన శివరాత్రి రాజు ఇంట్లో నలుగురితో కలిసి పేకాట ఆడుతుండగా పట్టుకున్నామని, పోలీసులు పట్టుకున్న వారిలో బోడు బాలాజీ, మిరియాల శంకర్, కొలిపాక ఉదయ్ కిరణ్ ఉన్నారని, వారి వద్ద రూ.8100 లను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేశామని తెలిపారు.



## ఏరియాలోని ఉపరితల గనులను సందర్శించిన జిఎం, ఓఎస్డి

**మందమర్రి టౌన్, మార్చి 22, సూర్య మేజర్ న్యూస్.**

2023-24 ఆర్థిక సంవత్సరంలో సాధించాల్సిన బొగ్గు ఉత్పత్తి రవాణ లక్ష్యాలను సాధించడానికి గాను ఓఎస్డిగా నియమించిన ఎస్.డి ఎం.సుభాని మందమర్రి ఏరియాను సందర్శించారు. శుక్రవారం ఏరియా జనరల్ మేనేజర్ ఏ.మనోహర్, జిఎం (ఆర్ & డి) ఎస్.డి ఎం.సుభాని లు ఏరియా లోని కల్యాణిఖని ఓసి, ఆర్కే



ఓసిపిలను సందర్శించి, ఈ ఆర్థిక సంవత్సరం మిగిలిన పని దినాలలో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్య సాధనకు తీసుకోవలసిన చర్యలపై సంబంధిత ప్రాజెక్టు అధికారులకు, మేనేజర్లకు తగు సలహాలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్కె ఓసి ప్రాజెక్ట్ అధికారి ఏం.గోవిందరావు, ఆర్కె ఓసి మేనేజర్ సుధీర్ జక్కులవార్, సీనియర్ సర్వే అధికారులు ఎం.శేఖర్, పి.మహేందర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ కే రామరాజు, కేకే ఓసి రక్షణ అధికారి రమేశ్, ప్రాజెక్ట్ ఇంజనీర్ సూర్య నారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

## వర్షపు నీటిపై గ్రామస్తులకు అవగాహన



**సోన్, మార్చి 22 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని కుచన్పల్లి గ్రామంలో శుక్రవారం ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా వర్షపు నీటిపై గ్రామస్తులకు ఎంపీడీవో సురేష్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సురేష్ మాట్లాడుతూ నీటి బొట్టు - ఒడిసి పట్టు అంటూ రాబోయే వర్షాకాలంలో వర్షపు నీటిని వృధా పోనీయకుండా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని, భూగర్భ జలాలు పెరగడానికి ప్రతి ఒక్కరూ దోహదపడాలని అన్నారు. అనంతరం ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ లక్ష్మణ్, ఈజీఎస్ సిబ్బంది, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపైనే ధాన్యం కుప్పలు

**నిర్మల్ మార్చి 22, సూర్య మేజర్ న్యూస్**

రోడ్లపై రైతులు ధాన్యం కుప్పలు ఆరబోస్తుండడంతో వాహనదారులకు ఇబ్బందిగా మారి పలు ప్రమాదాలకు కారణం అవుతున్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేశారు. నిర్మల్ జిల్లాలోని పలు రహదారులపై మొక్కజొన్న, ధాన్యం కుప్పలు రాత్రంతా రోడ్డుపై ఉంచడంతో చీకట్లో కుప్పలు కనిపించక వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారన్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రయాణికులు కోరుతున్నారు.



## పెద్దపల్లి ఎంపి టికెట్ గడ్డం వంశీకృష్ణకు కేటాయించడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఆనంద ఉత్సవాలు

**రామకృష్ణాపూర్, మార్చి 22, సూర్య మేజర్ న్యూస్**

చెన్నూర్ శాసన సభ్యులు డా గడ్డం వివేక్ వెంకటస్వామి తనయుడు గడ్డం వంశీ కృష్ణకి కాంగ్రెస్ పార్టీ జాతీయ అధిష్టానం పెద్దపల్లి పార్లమెంట్ టికెట్ కేటాయించినందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భాణసంచ కాల్చి అనందోత్సవం జరుపుకున్నారు, క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో



ముందుగా స్వర్గీయ వెంకటస్వామి చిత్ర పటానికి పూల మాల వేసి క్యాండిల్స్ వెలిగించి నివాళులు అర్పించారు, ఈ యొక్క కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పల్లె రాజు మాట్లాడుతూ.. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో గడ్డం వంశీ కృష్ణని భారీ మెజరితో గెలిపిస్తామని తెలియజేశారు, కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి పిన్నంటి రఘునాథ్ రెడ్డి, మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపతి రాజయ్య, మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ జంగం కళ, సాగర్ రెడ్డి, నాయకులు అబ్దుల్ అజీజ్, ఒడ్నాల శ్రీనివాస్, కౌన్సిలర్స్ పుల్లురి సుధాకర్, కొక్కులా సతీష్, పార్టీ సీనియర్ నాయకులు మహంకాళి శ్రీనివాస్,నీలం శ్రీనివాస్ గౌడ్, మెట్ట సుధాకర్, ఆకుల రాజయ్య, ధికొండ శ్యామ్ గౌడ్, పలిగిరి కనకరాజు, పుల్లురీ కళ్యాణ్ యూత్ నాయకులు మొకనాపల్లి రామకృష్ణా, రాం సాయి, వెంకటరెడ్డి, అఫ్జల్ లాడెన్,బత్తుల వేణు, గూడ సత్తయ్య, రేషవేణి మల్లేష్, వెంకటేశ్వర్లు,బానేష్, మహిళ నాయకురాలు శారద, సునీత,సృజన, రాజేశ్వరి,దీపా, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎంపి అభ్యర్థిగా గడ్డం వంశీకృష్ణను ప్రకటించడంతో అంబరాన్నంటిన సంబరాలు

**మందమర్రి టౌన్, మార్చి 22, సూర్య మేజర్ న్యూస్.**

కాంగ్రెస్ పార్టీ నుండి పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా వంశీకృష్ణను ప్రకటించడంతో శుక్రవారం మందమర్రి పట్టణంలోని పాత బస్టాండ్ ప్రాంతంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సొతుకు సుదర్శన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు బాణాసంచా పేల్చి, మిఠాయిలు పంచి మిన్నంటిన సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ గత కొన్ని దశాబ్దాలుగా పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో పేదలకు ఎంతో సేవ చేస్తున్న కాక కుటుంబ సభ్యుడైన వంశీకృష్ణ కు టికెట్ దక్కడం చాలా సంతోషకరమైన పేర్కొన్నారు. పెద్దపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా రాబోయే ఎన్నికల్లో వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించుకునేందుకు పార్లమెంటు పరిధిలోని ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త వంశీకృష్ణ గెలుపు కోసం కృషి చేయాలని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో కాక కుటుంబం ఎంతో కష్టపడిందని ఎన్నో త్యాగాలు చేసిందని పేర్కొన్నారు. విశాఖ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇప్పటికే పలు ఏరియాలలో త్రాగునీరు, పాఠశాలకు బెంచీలు, దుప్పట్లు పంపిణీ చేస్తూ ఎన్నో సేవా కార్యక్రమాలను కాక కుటుంబం నిర్వహిస్తుందని పేర్కొన్నారు. వారు చేసిన సేవలకు మనం ఏమి ఇచ్చినా వారి రుణం తీర్చుకోలేమని, అందుకే ప్రతి ఒక్కరు రాబోయే ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయన కోరారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో నేటి నుంచి ఎన్నికలు ముగిసే వరకు ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త యువ నాయకుడు వంశీకృష్ణ గెలుపు కోసం విరామం లేకుండా కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎండి జమీల్, మంకు రమేష్, ఎండి సుకూర్, వేటూరి సత్యనారాయణ,ఆలం శంకర్, పోలు శ్రీనివాస్,గుడ్ల శ్రీనివాస్,గజ్జెల్లి లక్ష్మణ్, ఆకుదారి శ్రీనివాస్, నర్సోజి, రాగుల శ్రీనివాస్, తాడవేణి కనకయ్య, మెకానిక్ రాము,బత్తుల సతీష్, శశిధర్, నాగుల దుర్గయ్య, ఎం కొమురయ్య, కాసర్ల కన్నయ్య, బండారి శివ తదితరులు పాల్గొన్నారు.



## మహిళా ఉద్యోగులకు సౌకర్యాలు కల్పించాలి...ఏఐటీయుసి నాయకులు



**మందమర్రి టౌన్, మార్చి 22, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి ఏరియాలోని వివిధ గనులు, డిపార్ట్ మెంట్ లలో విధులు నిర్వహిస్తున్న మహిళ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించి, వారికి సౌకర్యాలు కల్పించాలని కోరుతూ ఏఐటియుసి నాయకులు ఏరియా జనరల్ మేనేజర్ కు శుక్రవారం వినతిపత్ర%శీ% అందచేశారు. ఈ సందర్బంగా మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ మాట్లాడుతూ ఏరియాలోని గనులు, డిపార్ట్మెంట్, కార్యాలయాలలో క్లరికల్ మహిళ విభాగాలలో పనిచేసే ఉద్యోగులకు సరైన వసతులు లేక ఉద్యోగులు చాలా ఇబ్బందికి గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫర్నిచర్స్. చైర్స్ ప్రింటర్స్, సీలింగ్ ఫ్యాన్స్, కూలర్స్, అవసరం ఉన్నచోట ఏసి లు సమాకూర్చాలని, తదితర సమస్యలతో కూడిన వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ. దాగం మల్లేష్, రామకృష్ణాపూర్ బ్రాంచ్ సెక్రటరీ అరకొండ ఆంజనేయులు, దాసరి తిరుపతి గౌడ్, బ్రాంచ్ సహాయ కార్యదర్శి లక్ష్మీనారాయణ, ఎస్ నాగేశ్వరరావు, గుల్ల శ్రీనివాస్, సత్యనారాయణ, బాలయ్య, నాయకులు ఫిట్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్పి వన్ గనిలో ప్రమాదానికి బాధ్యులైన అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలి

### - టి మణిరం సింగ్ ప్రధాన కార్యదర్శి టి ఎన్ టి యు సి

**బెల్లంపల్లి టౌన్, మార్చి 22 సూర్య మెజార్ న్యూస్,**

ఎస్ఆర్పి ఏరియాలోని ఎస్ఆర్పి రన్నింగ్ లైన్ లో సత్యనారాయణ, అనే కార్మికునికి ప్రమాదం జరిగింది. మందమరి ఏరియా స్టోర్స్ లో ప్రమాదవశాత్తు కర్రే రాజు అని కార్మికుడు, చనిపోయి వారం రోజులు రాకముందే, ఎస్ఆర్పి వన్ ఇంక్లైన్లో ప్రమాదం జరిగి సత్యనారాయణ అనే రూప్లేసర్ పుల్లి ని శుభ్రం చేసే సమయంలో ప్రమాదవశాత్తు కాళ్లు పులి లో ఇరుక్కుపోయి రెండు కాళ్లు తెగిపోయాయి అని తెలిపారు. సింగరేణి యాజమాన్యానికి ఉత్పత్తి పై ఉన్న ప్రేమ, కార్మికుల యొక్క ప్రాణాల మీద లేదని సేఫ్టీ నీ గాలికి వదిలేయడం వలన వారి యొక్క ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని వరుస ప్రమాదాలు జరగకుండా డీజిఎంఎస్ సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని, సింగరేణి యాజమాన్యం మార్చి నెల ముగుస్తున్న సందర్భంగా మేనేజ్మెంట్ పూర్తిగా ప్రొడక్షన్ పై టార్గెట్ మీద శ్రద్ధ చూపడంతో సేఫ్టీన్ నిర్లక్ష్యం చేయడం వలన ఈ ప్రమాదాలు, జరుగుతున్నాయని ఈ ప్రమాదాల పట్ల టి ఎన్ టి యు సి యజమాన్యాన్ని హెచ్చరిస్తుందని బెల్లంపల్లి రీజియన్ గోదావరిఖని రీజన్లో వరుస ప్రమాదాలు జరుగుతున్నాయని, దీనికి యజమాన్యం యొక్క నిర్లక్ష్యానికి నిదర్శనమని అతనికి మెరుగైన వైద్యం అందించి త్వరగా కోలుకునేలా చూడాలని, ఈ జరుగునటువంటి ప్రమాదాలకు పూర్తి బాధ్యత మేనేజ్మెంట్ వహించాలని, బద్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని, అలాగే గెలిచిన యూనియన్లు సింగరేణి యాజమాన్యం సేఫ్టీ కమిటీ లు సరిగ్గా పని చేయకపోవడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయని. మళ్లీ ఇలాంటి ప్రమాదాలు పునరావృత్తం కాకుండా సింగరేణి సి అండ్ ఎం డి రక్షణ చర్యలు తీసుకోవాలని టి ఎన్ టి యు సి నాయకులు, టి మణిరామ్ సింగ్ సింగరేణి కాలర్స్ లేబర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సింగరేణి కాలరీస్ ఉపాధ్యక్షులు గద్దెల నారాయణ, కె భూపతి ఎండి పాషా, ఎన్ వెంకటస్వామి బెల్లంపల్లి ఏరియా నా టిఎన్టియుసి నాయకులు డి చంద్రమౌళి, జిల్లా అధ్యక్షులు ఓ జీవరత్నం ఎం రాజయ్య కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు బుల్లు మల్లయ్య అధ్యక్షులు ఎండి హాసన్ కొత్తూరు నారాయణ హెచ్చరించారు.

సూర్య www.suryaa.com

శనివారం 23 మార్చి 2024

## లోకసభ సాధారణ ఎన్నికల సందర్భంగా చెక్‌పోస్ట్‌ల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### - సిబ్బందికి తగు సూచనలు సలహాలు

### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంఘ్వాన్

**నిర్మల్ ప్రతినిధి మార్చి 22, సూర్య మేజర్ న్యూస్**

చెక్‌పోస్ట్‌ల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. లోకసభ సాధారణ ఎన్నికల సందర్భంగా సారంగాపూర్ మండలం చించోలి వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పటిష్ట నిఘా చర్యలు చేపట్టి విస్తృత తనిఖీలు నిర్వహించాలని, నగదు, మద్యం రవాణాను నియంత్రించాలని అన్నారు. పోలీసు సిబ్బంది విధులు నిర్వహణ,ఎన్ని వాహనాలు తనిఖీ చేసింది అడిగి తెలుసుకున్నారు. ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని, సిసి కెమెరా లు ఏర్పాటు చేయాలని సూచించారు.వాహనాల తనిఖీ సంబంధించిన రిజిస్టర్‌లను నిర్వహించాలన్నారు. ప్రతి చెక్ పోస్ట్ లో వీడియోగ్రఫీ చేయాలన్నారు. అప్రమత్తంగా వుంటూ, 24 గంటల పటిష్ట నిఘా పెట్టాలని ఆయన అన్నారు.లోకేశ్వరం మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. పిల్లలు ఎంతమంది ఉన్నది, మెనూ ప్రకారం పౌష్టికాహారం అందిస్తున్నది సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో స్టోర్స్ ను తనిఖీ చేసి, సామాగ్రి నిలువను పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రం నుండి ఇస్తున్న గుడ్ల నాణ్యతను పరిశీలించారు. అగ్రిమెంట్ ప్రకారం గుడ్ల బరువు వుండేలా చూడాలన్నారు. చిన్నారులకు, గర్భిణీలు, బాలింతలకు ప్రతిరోజూ పౌష్టికాహారం అందించాలని సూచించారు. అలాగే ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల హాజరు,ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని సూచించారు.అలాగే పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు.పోలింగ్ కేంద్రాల్లో త్రాగునీరు, విద్యుత్, టాయిలెట్ తదితర మౌళిక సదుపాయాలు కల్పించాలని సూచించారు.మిషన్ భగీరథ నీటి సరఫరా లేనిచోట ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు అవసరమున్నచోట పెయింటింగ్ వేయాలని,టాయిలెట్లలో రన్నింగ్ వాటర్ ఉండాలన్నారు.ఫ్యాన్లు,లైట్లు సరిపోను వుండేలా చర్యలు చేపట్టాలన్నారు. భద్రతాపరంగా చర్యలు తీసుకోవాలని, కాంపౌండ్ వాల్ లేని పోలింగ్ కేంద్రాలకు వెంటనే కాంపౌండ్ వాల్ ఏర్పాట్లు చేయాలని ఆయన అన్నారు.భద్రత పరంగా అన్ని చర్యలు చేపట్టాలన్నారు.లోకేశ్వరం మండలం పంచగుడి, నిజామాబాద్, నిర్మల్ అంతర్ జిల్లా చెక్ పోస్టు లను తనిఖీ కలెక్టర్ తనిఖీ చేసారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా అంతట పటిష్ఠ నిఘా పెంచాలని అధికారులను ఆదేశించారు. ప్రతి వాహనాన్ని తనిఖీలు నిర్వహిస్తూ రికార్డులు నమోదు చేయాలనీ సూచించారు.అనంతరం లోకేశ్వరం తహసీల్దార్, మండల పరిషత్ కార్యాలయాలను సందర్శించారు.సిబ్బందినిర్వహిస్తున్నవిధులనుఅడిగితెలుసుకున్నార ు.పెండింగ్ ధరణి దరఖాస్తులను వెంటనే పూర్తిచేయాలని సూచించారు. మీసేవా ద్వారా ధ్రువీకరణ పత్రాలను సకాలంలో అందించాలని ఆదేశించారు. కార్యాలయాల రికారులను పరిశీలించి అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేసారు. అనంతరం నర్సరీని సందర్శించి మొక్కల సంరక్షణకు ప్రతి రోజు నీరందించాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమాలలో నిర్మల్,బైంసా ఆర్.డి.ఓలు రత్నకల్యాణి,కోమల్ రెడ్డి, సారంగాపూర్,లోకేశ్వరం తహసీల్దార్లు శ్రీదేవి, మోతీరాం, ఎం.పి.డి.ఓరామకృష్ణ,అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



## అనుమతి లేకుండా మద్యం విక్రయిస్తే చర్యలు-సి.ఐ

**భైంసా,మార్చ్ 22,సూర్య మేజర్ న్యూస్**



ఎలాంటి అనుమతులు లేకుండా మద్యం విక్రహిస్తే చర్యలు తప్పవని పట్టణ సీఐ రాజారెడ్డి అన్నారు.శుక్రవారం పట్టణంలోని బైల్ బజార్ లో శివ అనుమతులు అక్రమంగా మద్యం విక్రహిస్తున్న బెల్ట్ షాప్ పై సీఐ రాజారెడ్డి పోలీస్ సిబ్బందితో దాడిచేసి 13.5 లీటర్స్ మద్యం, రూ.6 వేలు ఉంటుందన్నారు.మద్యం సీజ్ చేసి ఒకరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు సీఐ తెలిపారు. ఎన్నికల కొడుకు అమలులో వున్న నేపథ్యంలో ఎవరు కూడా అక్రమంగా అమ్మిన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ఈ దాడిలో స్థానిక ఎస్ఐ షరీఫ్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ఉపాధ్యాయులకు మినహాయింపును ఇవ్వాలి

**నిర్మల్ మార్చి 22, సూర్య మేజర్ న్యూస్**

ఉపాధ్యాయులకు ప్రత్యేక టెట్ నిర్వహించాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు భూమన్న యాదవ్ ఆన్నారు. శుక్రవారం సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు రెగ్యులర్ బీఈడీ, డైట్ వారితో సమానంగా టెట్ (ఉపాధ్యాయ అర్హత) పరీక్ష




రాయమనడం సరైనది కాదని అన్నారు. 50 సంవత్సరాలు పైబడిన వారికి, 2010 సంవత్సరం కంటే ముందు ఉపాధ్యాయులుగా నియమితులైన వారికి టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని అన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ప్రపంచ నీటి దినోత్సవం

**నిర్మల్ మార్చి 22, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని సోఫినగర్ నగర్ కేజీబీవీ ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం ప్రపంచ నీటి దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పంటలకు నీరు అందించే విధానాన్ని విద్యార్థులకు సూచించారు. తాగు సాగు నీరు వృధా చేయకుండా ప్రతి ఒక్కరు నీటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని కోరారు. ఇందులో బయోసైన్స్ ఉపాధ్యాయురాలు శైలజ, ఎస్ఓ సుజాత తదితరులున్నారు.

## ఎండ తీవ్రత పెరగడంతో సిబ్బందికి ఆర్టీసీ డిపో లో మజ్జిగ పంపిణి

**నిర్మల్ మార్చి 22, సూర్య మేజర్ న్యూస్**

ఎండ తీవ్రత పెరగడం వలన బస్సులలో డ్యూటీ చేస్తున్న డ్రైవర్ కండక్టర్ లకు మరియు గ్యారేజీ సిబ్బంది,ఆపీస్ సిబ్బందికి ఆర్టీసీ నిర్మల్ డిపో మేనేజర్ ప్రతిమారెడ్డి మజ్జిగ పంపిణి చేసారు.ఉద్యోగులు ఎండ తాకిడికి అప్రమత్తంగా ఉండాలని,వేడి గాలి సోకకుండా చెవులకు తలకు తెల్లని టావెల్ ధరించి డ్యూటీ చేయాలని,దూర ప్రాంతాలకు వెళ్లు ఉద్యోగులు డాబా దగ్గర ఆపకుండా ఇంటిబోజనం తీసుకెళ్లాలని,ఎక్కడ పడితే అక్కడ తిని ఆరోగ్యం పాడుచేసుకోవద్దని తను తెలిపారు. ఫుడ్ ఇన్ఫెక్షన్ అయి వాంతులు వీరేషణాల కు గురికావద్దని ఆమె సూచించారు.త్వరలో ఓ. ఆర్.ఎస్.ప్యాకెట్లు పంపిణిచేస్తాము వాటిని నీటిలో కలుపుకోవాలని ఆమె సూచించారు.కార్యక్రమములో అసిస్టెంట్ మేనేజర్ లు ఐ.రాజశేఖర్,నవీన్ కుమార్ ఉద్యోగులు పాల్గొన్నారు.



## మహిళల కార్మికులకు విద్యార్హతలకు తగిన పని కల్పించాలి..ఏఐటీయూసీ నాయకులు




**మందమర్రి టౌన్, మార్చి 22, సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణి మహిళ కార్మికులకు విద్యార్హతలకు, వారు చేయ గలిగిన పనులను మాత్రమే కేటాయించాలని సింగరేణి యాజమాన్యాన్ని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఏఐటీయూసీ నాయకులు ఏర్పాటుచేసిన సమావేశంలో శైలేంద్ర సత్యనారాయణ మాట్లాడుతూ సింగరేణిలో కుటుంబ బాధ్యతలను స్వీకరిస్తూ డిపెండెంట్స్ గా తండ్రి ఉద్యోగంలో బదిలీ వర్కర్ గా విధుల్లో చేరుతున్నారని, మందమర్రి ఏరియాలో ఖాళీలు లేనికారణగా మగ పిల్లలను ఇతర ఏరియా లకు బదిలీ చేస్తున్నారని, మహిళ డిపెండెంట్ లు ఇతర ఏరియాలో పనిచేయలేరు గనక స్థానికంగా ఉద్యోగాలు ఇవ్వాలని ఏఐటీయూసీ యాజమాన్యంతో మాట్లాడి స్థానికంగా ఉద్యోగాలు కల్పిస్తూన్నామని తెలిపారు. జియం ఆఫీస్ ఏరియా వర్కుషాప్ లో, ఏరియా స్టోర్ లో, ఏరియా ఆసుపత్రిలో పిజిలు, బిటెక్, ఎంటెక్, డిగ్రీ చదువు కున్నవారిని ఏఐటీయూసీ సంఘం ముందుండి యజమాన్యంతో మాట్లాడి వారి అర్హతలను బట్టి ఖాళీ ఉన్న స్థానాల్లో పోస్టింగ్ ఇవ్వడం జరిగిందనీ తెలిపారు. ఇటీవల కాలంలో మహిళ డిపెండెంట్స్ ఎక్కువ మంది ఉద్యోగంలో చేరడంతో ఖాళీలు లేని కారణంగా, గనులు, ఓసీలకు పోస్టింగ్ యజమాన్యం ఇవ్వడం జరిగిందని, ఖాళీలు లేక మగవారు చేసే పనులలో మహిళలను పనులు చేపించడం దూరదుష్టకరమని, కొందరు మహిళలు సింగరేణిలో ఉద్యోగం రావడం అదృష్టంగా భావించి విధులు నిర్వహిస్తున్నారని, మరికొందరు చదువుకున్న వారు సంస్థలో ఏదైనా ఆఫీసులో లైట్ జబ్ దొరకకుండా పోతుందా అని వేచి చూసి విధుల్లో చేరిన మహిళలకు నిరాశే ఎదురైందని అన్నారు. బదిలీ వర్కర్స్ గా అన్ని పనులు చేయలేని కారణంగా గతములోనే జియం దృష్టికి తీసుకెళ్లి ఏరియా వర్కుషాప్ లో ప్రత్యేక వైండింగ్ సెక్షన్ ఏర్పాటు చేసి మహిళలకు శిక్షణ ఇచ్చి వారిని వర్క్ షాపులో పోస్టింగ్ ఇవ్వాలని వినతి చేశామని తెలిపారు. మహిళ కార్మికులకు అండగా ఉంటామని, కార్మికుల హక్కుల కొరకు యజమాన్యతో పోరాడుతామని, కొన్ని కార్మిక సంఘాలు పని కట్టుకుని రాజకీయం చేస్తున్నారని, ఇటీవల ఓసీలో జరిగిన సంఘటన దూరదుష్టకరమని, అట్టి సంఘటనపై విచారణ చేపట్టాలని, ఓసి యజమాన్యం ఇబ్బందులకు గురి చేస్తే బాద్యులు ఎవరైనా శిక్షకు అర్హులే నని, మహిళలు ఆదర్య పడవద్దని, అదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీమానాధుని సుదర్శన్, కంది శ్రీనివాస్, సోమిసెట్టి రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా పోషక పక్వాడ కార్యక్రమం

**సారంగాపూర్ మార్చి 22 సూర్య మేజర్ న్యూస్**

సారంగాపూర్,నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం కేంద్రంలో 2,4 అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయ గౌరీ అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో పోషక పక్వాడ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సరైన పోషణ ఆరోగ్య తెలంగాణ లక్ష్యంతో పోషక లోపం లేని గ్రామాలను తీర్చిదిద్దడం కోసం అంగన్వాడీల ద్వారా గర్భిణి స్త్రీలకు, చిన్నపిల్లలకు పౌష్టిక ఆహారం అందించడంలో అంగన్వాడి కేంద్రాలు ముందు భాగాన నిలుస్తున్నాయని వారు అన్నారు. ప్రతి ఒక్కరూ సమతుల ఆహారం తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అలాగే చిరుధాన్యాలు తినడం ద్వారా వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ రాజ్యలక్ష్మి, భాగ్య, అంగన్వాడి ఆయలు, గర్భవతులు బాలింతలు పిల్లలు పాల్గొన్నారు.



## పోటీ పరీక్షల అభ్యర్థులకు పూర్తి మెటీరియల్ అందుబాటులో ఉంచాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్



**మంచిర్యాల,మార్చి22, సూర్య మేజర్ న్యూస్ :**
ప్రభుత్వ ఉద్యోగాల పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే నిరుద్యోగ అభ్యర్థులకు అవసరమైన పత్రికలు, పుస్తకాలు, మెటీరియల్సు అందుబాటులో ఉంచాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయాన్ని జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్తో కలిసి సందర్శించి గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన సౌకర్యాలు, రిజిస్టర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధి దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని అన్ని గ్రంథాలయాలలో పాఠకులకు, పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు అవసరమైన పత్రికలు, పుస్తకాలు, ఇతర మెటీరియల్సు అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. పోటీ పరీక్షల అభ్యర్థులు గ్రంథాలయాలో లభించే మెటీరియల్సు సద్వినియోగం చేసుకొని పోటీ పరీక్షలలో విజయం సాధించాలని తెలిపారు. గ్రంథాలయానికి వచ్చే పాఠకులు, అభ్యర్థులు తప్పనిసరిగా సభ్యత్వం తీసుకోవాలని, సభ్యత్వం తీసుకున్న వారికి గుర్తింపు కార్డులు జారీ చేసి వారిని గ్రంథాలయం లోనికి అనుమతించడం జరుగుతుందని తెలిపారు. వేసవికాలం అయినందున గ్రంథాలయానికి వచ్చే వారికి ఎలాంటి అసౌకర్యం లేకుండా త్రాగునీరు, విద్యుత్ సరఫరా ఇతరత్రా సౌకర్యాలపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ నిర్వాహకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో చేరిన కౌన్సిలర్ లు

**నిర్మల్ మార్చి 22, సూర్య మేజర్ న్యూస్**
నిర్మల్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్ లు నల్లూరి పోశెట్టి, తారక వాణి రఘువీర్ లు శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసేంత వరకు నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గత పది సంవత్సరాల కాలం లో కుటుంబ పాలనలో విసిగిపోయిన బీఆర్ఎస్ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో అందిస్తున్న పాలనకు ఆకర్షితులై పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నారని తెలిపారు.

## మహిళలకు గృహోపకరణ నిత్యావసర వస్తువుల తయారీ, ఉచిత శిక్షణ తరగతులు

**నిర్మల్ మార్చి 22, సూర్య మేజర్ న్యూస్**
యాక్సెంచర్-ఈ డి ఐ ఐ ఆధ్వర్యంలో ఈరోజు శిక్షణ తరగతుల్లో భాగంగా నిర్మల్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నటువంటి హౌస్ హోల్డ్ సప్లైసెస్ శిక్షణ తరగతులో ఈరోజు హ్యాండ్ వాష్ ఫ్లోర్ క్లీనర్ తయారీ విధానం నేర్పించడం జరిగింది ఎంత మోతాదులో ఏ ముడి సరుకులు ఎలా వాడాలో అభ్యర్థులకు ట్రైనర్ రజిత వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఈ డి ఐ ఐ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ పాల్గొనడం జరిగింది.



## నూజివీడు సీడ్స్‌తో అధిక దిగుబడులు

### - విన్నర్ మొక్కజొన్న విత్తనాలపై రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏ స్ ఎం .రాజబాబు

**లక్షెట్టిపెట్, సూర్య మేజర్ న్యూస్**



దండేపల్లి మండలంలోని నాగసముద్రం గ్రామంలో నూజివీడు సీడ్స్ కంపెనీ మొక్కజొన్న విన్నర్ ఎన్ మ్ హెచ్ 8352 అనే రకమును గ్రామానికి చెందిన అనవేణి తిరుపతి వ్యవసాయ పొలంలో రైతులతో క్షేత్ర ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంపెనీ ఏ స్ ఏం రాజబాబు మాట్లాడుతూ.. ఈ నూతన విన్నర్ మొక్కజొన్న వంగడం మిగతా రకాల హైబ్రిడ్ వంగడాల కంటే నాలుగైదు క్వింటాలు అధిక దిగుబడి వస్తుందన్నారు. అంతేకాకుండా అధిక గాలులు వీచినప్పుడు కూడా కింద పడకుండా ఉంటుందని, రోగాలను తట్టుకుంటుందని వివరించారు. ఇట్టి కార్యక్రమానికి వివిధ గ్రామాల నుండి సుమారు 100 మంది రైతులు క్షేత్ర ప్రదర్శన కార్యక్రమాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో .ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం డీలర్ పోషన్న, కంపెనీ ఎంప్లాయ్ మేకల సంతోష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మైలారం గ్రామపంచాయతీ శ్రీ రాజరాజేశ్వర స్వామి శివాలయం విగ్రహ ప్రతిష్టపన



**బెల్లంపల్లి టౌన్, మార్చి 22 సూర్య మేజర్ న్యూస్**
కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన బెల్లంపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కారుకూరి రామ్ చందర్ , టిపిసిసి ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి. వారు మాట్లాడుతూ, మైలారంలో, విగ్రహ ప్రతిష్టకు రావడం నాకు సంతోషం కలిగించిందని నేను చేసుకున్న పుణ్యమని, ఈ దైవం ఆశీస్సులతో తెలంగాణలో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని, రాబోయే కాలంలో దేశంలో కాంగ్రెస్ గెలిచి దేశాన్ని పాలించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ , యువజన కాంగ్రెస్ మంచిర్యాల జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ బాలు యాదవ్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన వేడుకలు

**నిర్మల్ మార్చి22, సూర్య మేజర్ న్యూస్**
నిర్మల్ జిల్లా కేంద్రంలో శ్రీ వల్లి దేవ సేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన వేడుకలు అంగరంగ వైభవంగా కొనసాగాయి. ఈ సందర్భంగా వేద పండితులు చంద్రశేఖర శర్మ ఆధ్వర్యంలో శుక్రవారం మహాగణపతి పూజ, యంత్ర ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్టాపన, మహా కుంభాభిషేకం, సుబ్రహ్మణ్యేశ్వర కళ్యాణం మంత్రపుష్పం తదితర కార్యక్రమాలు చేపట్టారు.



## ట్రాన్స్ పోర్ట్ కార్మికుల చర్చలు సఫలం, సమ్మె విరమణ

### - ఏఐటీయూసీతోనే కార్మికుల హక్కులు సాధ్యం
### - ఏఐటీయూసీ రీజియన్ అధ్యక్షుడు బోగే ఉపేందర్




**మందమర్రి టౌన్, మార్చి 21, సూర్య మేజర్ న్యూస్.**
కార్మిక హక్కులు ఏఐటీయూసీతోనే సాధ్యమని బెల్లంపల్లి రీజియన్ అధ్యక్షుడు బోగే ఉపేందర్ అన్నారు. మందమర్రి ఏరియాలోని సింగరేణి సంస్థలోని పనిచేస్తున్న కోల్ ట్రాన్స్ పోర్ట్ కార్మికుల సమ్మె రెండవ రోజు కొనసాగిన నేపథ్యంలో కోల్ ట్రాన్స్ పోర్ట్ యూనియన్, సింగరేణి యాజమాన్యంతో గురువారం జరిగిన చర్చలు సఫలీకృతమయ్యాయి. ఈ మేరకు డ్రైవర్లకు 20,500, క్లీనర్లకు10,250 చెల్లించేందుకు ఒప్పందం జరిగిందనీ, అలాగే ప్రతి నెల 15వ తారీకు లోపు వేతనాలు చెల్లించడానికి ఒప్పందం జరిగిన నేపథ్యంలో సమ్మెను విరమిస్తున్నట్లు తెలిపారు. సమ్మెకు సహకరించిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాకు, మధ్యవర్తిత్వం చేసిన పోలీస్ శాఖ వారికి ఏఐటీయూసీ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మందమరి కార్యదర్శి దుర్గరాజు సహాయ కార్యదర్శి రాజేశం ట్రాన్స్పోర్ట్ కార్మికులు డ్రైవర్ల సంఘం నాయకులు కుమార్, శ్రీశైలం, పల్లె కుమార్, శ్రీనివాస్, అనిల్, ఖాజా, రవి, సంతోష్, ఉమా మహేశ్వర్, కృష్ణ రెడ్డి తోపాటు తదితరులు పాల్గొన్నారు. ఇట్టి చర్చల్లో యూనియన్ నుంచి రీజియన్ అధ్యక్షుడు బోగే ఉపేందర్, సీపీఐ మందమర్రి కార్యదర్శి దుర్గరాజు, సహాయ కార్యదర్శి రాజేశం, డ్రైవర్లు కుమార్, శ్రీశైలం, శ్రీనివాస్ ట్రాన్స్పోర్ట్ నుంచి ప్రవీణ్ రావు, శ్రీనివాస్ గౌడ్, జనార్ధను,లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఈనెల 24న నిర్మల్ కి
## ప్రొఫెసర్ కోదండరాం



**నిర్మల్ మార్చి 22, సూర్య మేజర్ న్యూస్**
ఈనెల 24న నిర్మల్ జిల్లాకు ఆచార్య కోదండరాం రానున్నారని తెలంగాణ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు లింగన్న తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో జరిగే సమావేశానికి మధ్యాహ్నం 1:30 గంటలకు రానున్నారని పేర్కొన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పింఛనుదారుల సమస్యలపై చర్చించనున్నారని ఆయన పేర్కొన్నారు.

## మార్కెట్లో నేటి నుంచి భారత రైస్

**నిర్మల్ మార్చి 22, సూర్య మేజర్ న్యూస్**
నేటి నుంచి నిర్మల్ జిల్లా కేంద్రంలో భారత రైస్ అమ్మకాలు ప్రారంభం కానున్నాయి. కేంద్రం పేద, మధ్య తరగతి ప్రజల ప్రయోజనాల కోసం భారత్ రైస్ అనే పేరిట సన్న బియ్యం అమ్మకాలు జరపనున్నారు. దీంతో రూ.70 వరకు పలికే కిలో సన్న బియ్యం. రూ.29కి రానుంది. ఆధార్ కార్డ్ ప్రామాణికంగా ఒక్కో వ్యక్తికి గరిష్టంగా 10 కిలోల సన్న బియ్యం ఇవ్వనున్నారు.

## రాష్ట్ర సహాయ కార్యదర్శిగా వెంకట రమణ చారి

**నిర్మల్ ప్రతినిధి మార్చి 22,, సూర్య మేజర్ న్యూస్**
హైదరాబాద్ లోని తెలంగాణ సార్వత్రిక పరిషత్ లో గురువారం దూప దీప నైవేద్యం సంఘ రాష్ట్ర అధ్యక్షుడు వాసుదేవశర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన కార్యవర్గంలో సారంగాపూర్ మండలం బోరిగాం గ్రామానికి చెందిన తుపాకుల వెంకటరమణ చారిని రాష్ట్ర సహాయ కార్యదర్శిగా నియమించారు. నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం అనంతరం క్రోధినామ సంవత్సర పంచాంగం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళనంలో వారి సమస్యలపై చర్చించారు.